

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1




సంపుటి : 14 సంచిక : 20 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 17-01-2026 పేజీలు :12 వెల :03/-

## హైదరాబాద్‌లో హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్ట్ మంత్రి జూపల్లి గగన విహారం

పల్లె వెలుగు

హైదరాబాద్‌లో శుక్రవారం హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ ప్రారంభమైంది. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. స్వయంగా గంటన్నర పాటు హాట్‌ఎయిర్ బెలూన్‌లో విహరిస్తూ గగనతలం నుంచి నగర అందాలను ఆస్వాదించారు. హైదరాబాద్ అందాలను గగనతలం నుంచి వీక్షించే అద్భుత అవకాశం నేడు నగర ప్రజల ముందుకొచ్చింది. తెలంగాణలో పర్యాటక రంగానికి కొత్త ఊపునిచ్చేలా



మిగతా 2లో

## కృష్ణా జిల్లాలో సంచలనం.. కోటి రూపాయల కోడి పందెం

పల్లె వెలుగు

కృష్ణా జిల్లా గన్నవరం కేసరపల్లి బరిలో జరిగిన కోటి రూపాయల కోడి పందెం తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారింది. కోడి పందేల వెనుక నడుస్తున్న కోట్ల రూపాయల లావాదేవీలు మరోసారి వెలుగులోకి రావడంతో, రానున్న రోజుల్లో ఈ వ్యవహారంపై పోలీసుల చర్యలు ఎలా ఉంటాయన్నది చర్చనీయాంశంగా మారింది. కృష్ణా జిల్లా: కృష్ణా జిల్లాలో మరోసారి కోడి పందేలు సంచలనంగా మారాయి. గన్నవరం మండలం కేసరపల్లి బరిలో జరిగిన కోడి పందెం ఏకంగా కోటి రూపాయల వరకు చేరడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. ఉత్కంఠగా సాగిన ఈ ముసుగు కోడి పందెంలో మిగతా 2లో ...........



## అంబరాన్నంటిన సంక్రాంతి వేడుకలు

పల్లె వెలుగు

సంబరాల సంక్రాంతి సిరిసిల్ల,వేములవాడ పట్టణాలతో పాటు పల్లెల్లో సందడి నింపింది. సంబరాల సంక్రాంతి సిరిసిల్ల,వేములవాడ పట్టణాలతో పాటు పల్లెల్లో సందడి నింపింది. వివిధ ప్రాంతాల్లో ఉన్న కుటుంబసభ్యులు, బంధువులు, ఆత్మీయుల కలయికలతో ఏంతో ఉత్సాహంగా మూడు రోజుల పండగను జరుపుకున్నారు. సంక్రాంతి మూడు రోజుల విశిష్టమైన పండుగ భోగి, మకర సంక్రాంతి, శుక్రవారం కనుమతో పండుగ సంబరాలను ఘనంగా ముగిసింది. గురువారం సంక్రాంతి పండుగను పల్లెల్లో రైతులు కూడా పచ్చని వరి పొలాలు, గెలిగింతలు పెట్టే చలిగాలులు.. అప్యాయతలు, బం ధుమిత్రుల పలకరింపులతో ఆనందంగా గడిపారు. జిల్లాలో సకినాలు, గారెల పిండి వంటల ఘుమఘుమలు ఇంటి ముంగిట రంగురంగుల ము గ్గులు శోభనిచ్చాయి. గంగిరెద్దుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా సంక్రాంతి అనుభూతులను నింపింది. నోములు నోచుకోవడంలో మహిళలు, పొంగల్ వేడుకల్లో యువతులు పతంగులతో పిల్లలు సందడి చేశారు. జిల్లాలోని పట్టణాలతో పాటు మండలాల్లో దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. పలు కాలనీల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అంద జేశారు. కొన్నిచోట్ల దూరప్రాంతాల నుంచి వచ్చిన కుటుంబ సభ్యులు, స్నేహితులు సమ్మేళనాలు నిర్వహించుకున్నారు. వేములవాడ టౌన్ : వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన భీమేశ్వరాలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు. గురువారం సంక్రాంతి పర్వదినాన ఆలయానికి,



మిగతా 2లో ...........

## ఆధార్ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్, ఇ-మెయిల్ ఎలా వెరిఫై చేయాలంటే

పల్లె వెలుగు

మీ మొబైల్ నంబర్, ఇ-మెయిల్ ఐడీ ఆధార్‌తో సరిగ్గా లింక్ అయి ఉండటం చాలా ముఖ్యం. ఇది ఓటీపీల ద్వారా ఆధార్ సర్వీసెస్ సులభంగా పొందడానికి సాయపడుతుంది. ఇవి లింక్ లేకపోతే మిస్‌యూజ్ రిస్క్ పెరుగుతుంది. సర్వీసెస్‌లో సమయాభావం పెరుగుతుంది. ఆధార్ కార్డ్ భారతదేశంలో ఐడెంటిటీ కోసం, అడ్రస్ ప్రూఫ్‌గా విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. మీ మొబైల్ నంబర్, ఇ-మెయిల్ ఐడీ ఆధార్‌తో సరిగ్గా లింక్ అయి ఉండటం చాలా ముఖ్యం. ఇది ఞాల ద్వారా ఆధార్ సర్వీసెస్(వ-ఆధార్ డౌన్‌లోడ్, అప్‌డేట్స్, గవర్నమెంట్ స్కీమ్స్), మిగతా 2లో ...........



## నేడు విధుల్లోకి నూతన కమిషనర్

గుంటూరు జిల్లా ప్రతినిధి:

గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్‌గా కె.మయూర్ అశోక్ శనివారం భాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం విశాఖపట్నం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తున్న అశోక్ బదిలీపై గుంటూరు కమిషనర్‌గా నియమితులైన విషయం తెలిసిందే. గతంలో తెనాలి సబ్ కలెక్టర్, విజయనగరం జిల్లా జాయింట్ కలెక్టర్‌గానూ ఈయన పనిచేశారు.



## స్టార్టప్‌లతో ఉద్యోగాల సృష్టి

### ప్రధాని మోడీ

న్యూఢిల్లీ పల్లె వెలుగు

దేశంలో స్టార్టప్‌లు భారీగా పెరుగుతుండటంతో ఉద్యోగావకాశాలు బాగా పెరుగుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. స్టార్టప్ ఇండియా 10వ వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్టార్టప్ ఇండియా పథకం దేశంలో ఆవిష్కరణలను పెంపొందించడానికి, వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి, పెట్టుబడి ఆధారిత వృద్ధిని ప్రారంభించడానికి దోహదపడుతుందని చెప్పారు. స్టార్టప్‌లు యూనికార్న్‌లుగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అవి తమ ఐపిఓలను ప్రారంభిస్తున్నాయని, మరిన్ని ఉద్యోగాలను సృష్టిస్తున్నాయని తెలిపారు. స్టార్టప్ ఇండియా ప్రారంభించిన తరువాత గత ఏడాది అత్యధికంగా 44 వేల కొత్త స్టార్టప్‌లు నమోదయ్యాయని చెప్పారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థ దేశంగా భారత్ స్థానాన్ని సంపాదించుకుందని ప్రధానమంత్రి చెప్పారు. పదేళ్లలో 500 నుంచి రెండు లక్షలకు స్టార్టప్‌లు పెరిగాయని, నాలుగు యూనికార్న్‌ల నుంచి 125 యాక్టివ్ యూనికార్న్‌లు పెరిగాయని చెప్పారు. భారతీయ యువత నిజమైన సమస్యలపై దృష్టిపెట్టి, వాటిని అధిగమిస్తోందని అన్నారు. 'నెలవారీ జీతాన్ని మించి ఆలోచించేవారిని గౌరవిస్తున్నాం. రిస్క్ తీసుకునే ఆలోచనలు ఇప్పుడు ఫ్యాషన్‌గా మారుతున్నాయి' అని మోడీ తెలిపారు. అనంతరం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ మీడియాతో మాట్లాడుతూ 2025లో రూ.10 వేల కోట్లతో ఆమోదించిన కార్పస్ ఫండ్ కృత్రిమ మేథస్సు, క్వాంటం టెక్నాలజీలు, రక్షణ, అంతరిక్షం వంటి రంగాల్లో ఆవిష్కరణలపై దృష్టిపెట్టిందన్నారు. ఇలాంటి రంగాల్లో స్టార్టప్‌లు విజయవంతం కావడానికి చాలా సమయం పడుతోందని, మరింతగా పెట్టుబడులను అందుబాటులో ఉంచాల్సి వస్తోందని అన్నారు.



## ఇపిఎఫ్ యుపిఐ ద్వారా విత్‌డ్రా

### -ఏప్రిల్ నుండి అమలు

న్యూఢిల్లీ పల్లె వెలుగు

యుపిఐ ద్వారా ఇపిఎఫ్‌ను విత్ డ్రా చేసుకునే విధానం ఏప్రిల్ నుండి అవలులోకి రానుంది. ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం క్లెయిమ్ ఫారమ్ సమర్పించి రోజుల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉన్న సంగతి తెలిసిందే. కొత్తవిధానంతో ఆ పరిస్థితి మారుతుందని, నిమిషాల్లోనే నగదు విత్‌డ్రా చేసుకోవడానికి అందుబాటులోకి వస్తుందని చెబుతున్నారు. 25 శాతం మొత్తాన్ని కనీస నిల్వగా ఉంచి, మిగిలిన 75 శాతం నుంచి అనుమతించిన సంఖ్య మేరకు నగదును విత్ డ్రా చేసుకోవచ్చని చెబుతున్నారు.




## యశ్వంత్ వర్మకు సుప్రీం షాక్

### అభిశంసనపై లోక్‌సభ కమిటీ ఏర్పాటుకు లైన్ క్లియర్

న్యూఢిల్లీ పల్లె వెలుగు

తనపై ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానం వ్యవహారంలో కమిటీని ఏర్పాటు చేయాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తీసుకున్న నిర్ణయాన్ని సవాలుచేస్తూ అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. జస్టిస్ వర్మ నివాసంలో జరిగిన అగ్ని ప్రమాదంలో నగదు తగలబడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జస్టిస్ వర్మను అభిశంసించేందుకు ఎంపీలు లోక్‌సభ స్పీకర్‌కు తీర్మానాన్ని అందజేశారు. కమిటీని ఏర్పాటు చేయాలని స్పీకర్ నిర్ణయించారు. దీనిని సవాలు చేస్తూ జస్టిస్ వర్మ సుప్రీంకోర్టును ఆశ్రయించగా చుక్కెదురైంది.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
శనివారం 17-01-2026

# హైదరాబాద్‌లో హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్ట్ మంత్రి జూపల్లి గగన విహారం

మొదటి పేజీ తరువాయి.....

హాట్ ఎయిర్‌బెలూన్ ఫెస్టివల్ శుక్రవారం నగరంలో ప్రారంభమైంది. గోల్కొండ కోట సమీపంలోని గోల్కొండ గోల్ఫ్ క్లబ్ పరిసరాల్లో ఈ ఫెస్ట్‌ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. మంత్రి స్వయంగా హాట్ ఎయిర్ బెలూన్‌లో గంటన్నర పాటు ప్రయాణించి నగర అందాలను గగనతలం నుంచి తిలకించారు. గోల్కొండ గోల్ఫ్ క్లబ్ నుంచి మొదలైన మంత్రి జూపల్లి ప్రయాణం 13 కిలోమీటర్ల దూరంలో అప్పాజీగూడ శివారులో ముగిసింది.అనంతరం.. మంత్రి మీడియాతో మాట్లాడుతూ హాట్ ఎయిర్ బెలూన్‌లో ప్రయాణం చిరస్మరణీయమని అన్నారు. ఈ ఫెస్ట్‌తో తెలంగాణ పర్యాటక రంగ చరిత్రలో ఓ కొత్త అధ్యాయం మొదలైందని అన్నారు. తెలంగాణ సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని చెప్పారు. పర్యాటకులకు కొత్త అనుభూతులను ఇచ్చే ఐడియాల అమలుకూ తాము సిద్ధమని తెలిపారు. పర్యాటక రంగం అభివృద్ధి కోసం సంప్రదాయం, సృజనాత్మకతను మేళవిస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్, స్వీట్ ఫెస్టివల్ లాంటి కార్యమాలు ఇప్పటికే రాష్ట్ర సాంస్కృతిక, ఆతిథ్య రంగ వైభవాన్ని గొప్పగా చాటాయని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. పర్యాటక రంగంలో రాష్ట్రం దూసుకుపోయేలా చేసేందుకు టెక్నాలజీ సాయంతో సాంస్కృతిక వైభవాన్ని చాటాలని అన్నారు. తెలంగాణ చారిత్రక వారసత్వానికి ప్రపంచ వేదికల్లో ప్రచారం కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ పర్యాటకం కొత్త పుంతలు తొక్కుతోందనేందుకు గగనతలంలోని బెలూన్‌లు ఒక సంకేతమని వ్యాఖ్యానించారు. పిల్లలు, పెద్దలు, యువత వచ్చి ఈ ఫెస్టివల్‌ను ఆస్వాదించాలని కోరారు.

# అంబరాన్నంటిన సంక్రాంతి వేడుకలు

మొదటి పేజీ తరువాయి.....

వచ్చిన ప్రభుత్వ విప్‌కు ఆలయ ఇవో రమాదేవి, అర్చకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు శేషవస్త్రాలు కప్పి స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్‌చైర్మన్ కనికరపు రాకేష్‌లు పాల్గొన్నారు. వేములవాడ : సంక్రాంతి పర్వదినాన్ని పురష్కరించుకుని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం పలు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భం గా సంప్రదాయబద్ధంగా గంగిరెద్దులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని అయ్యప్ప ఆలయం, సాయిబాబా ఆలయాలకు వెళ్లి శ్రీస్వామి వారలను దర్శించుకున్నారు. పట్టణంలో నిర్వహించిన క్రికెట్ పోటీలకు హా జరై పోటీలను ప్రారంభించారు. వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు. ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి : సంక్రాంతి సంబురాలు ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల్లో గురువారం ఘనంగా జరిగాయి.మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామాల్లోని యువజన సంఘాల ఆధ్వర్యంలో ముగ్గులు, క్రికెట్, వాలీబాల్ పోటీలను నిర్వహించా రు. తహసీల్దార్లు సుజాత, ముక్తార్‌పాషా, ఎంపీడీవోలు సత్తయ్య, శ్రీలేఖ, సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు రాహుల్‌రెడ్డి, లక్ష్మణ్, ఏఎంసీ చైర్మన్లు సబేరాబేగం, రాములు, సెస్ డైరెక్టర్లు కృష్ణహరి, మల్లేశం, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నర్సయ్యలు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చందుర్తి : మండల కేంద్రంలోని మహాలక్ష్మి అలయం అలయం ఎదుట, రామన్నపేట గ్రామాల్లో గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. చందుర్తిలో యువతీ యువకులకు మ్యూజికల్ చైర్, చంచా పరుగు, కుండ కొట్టుట పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పులి సత్తయ్య, పోతరాజు భారతి–నగేష్, ఉపసర్పంచ్ బత్తుల కాంత్రి, గణేష్, నాయకులు బాశెట్టి భాస్కర్, అత్తెన మహేందర్, మర్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు. కోనరావుపేట : మండలంలోని కనగర్తిలో రైతులు కాత్రేవుల పండు గను నిర్వహించారు. పశువుల కొమ్ములకు తైలాలను పూసి అందంగా అలంకరణ చేశారు. పందిరి వేసి పశువుల కాపరిగా బావించే కాటమరాజు ప్రతిమ, పశువుల ప్రతిమలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి నైవేద్యా లు సమర్పించారు. పూజించిన జలాలను పశువులపై చల్లారు.

# పీఎఫ్ ఖాతాదారులకు గుడ్ న్యూస్- ఏప్రిల్ నుంచి ఇలా కూడా డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చు!

**ఈపీఎఫ్ చందాదారులకు త్వరలో యూపీఐ విత్‌డ్రా సౌకర్యం**

**ఈ ఏడాది ఏప్రిల్ నుంచి కొత్త విధానం అమలులోకి రానుంది**

క్లెయిమ్‌ల భారం తగ్గించి, బ్యాంకింగ్ స్థాయి సేవలు అందించే లక్ష్యం. ఆటో సెటిల్‌మెంట్ పరిమితిని రూ.5 లక్షలకు పెంచిన ఈపీఎఫ్‌వో. పాక్షిక విత్‌డ్రా నిబంధనలను కూడా సరళీకరించిన సంస్థ. దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 8 కోట్ల మంది ఈపీఎఫ్‌వో (ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ) సభ్యులకు ఇది శుభవార్త. పీఎఫ్ ఖాతా నుంచి డబ్బులు ఉపసంహరించుకునే ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) ద్వారా పీఎఫ్ డబ్బులను నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేసుకునే సౌకర్యం అందుబాటులోకి రానుందని కార్మిక మంత్రిత్వ శాఖ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం పీఎఫ్ డబ్బులు విత్‌డ్రా చేయాలంటే క్లెయిమ్ ఫారమ్‌లు సమర్పించాల్సి ఉండగా, ఈ ప్రక్రియకు కొంత సమయం పడుతోంది. అయితే, కొత్త విధానం అమల్లోకి వస్తే, సభ్యులు తమ లింక్ అయిన బ్యాంకు ఖాతాకు యూపీఐ పిన్ ఉపయోగించి సులభంగా, వేగంగా నగదు బదిలీ చేసుకోవచ్చు. ఈ వ్యవస్థను సజావుగా అమలు చేయడానికి ఈపీఎఫ్‌వో అవసరమైన సాఫ్ట్‌వేర్ మార్పులు చేస్తోంది. ఇప్పటికే ఆటో–సెటిల్‌మెంట్ విధానంలో అనారోగ్యం, విద్య, వివాహం, గృహ నిర్మాణం వంటి అవసరాల కోసం చేసుకునే క్లెయిమ్‌లను 3 రోజుల్లోనే పరిష్కరిస్తున్నారు. ఈ విధానంలో పరిమితిని రూ.1 లక్ష నుంచి రూ.5 లక్షలకు పెంచారు. దీనికి తోడు, పాక్షిక ఉపసంహరణ నిబంధనలను కూడా సరళీకరించారు. గతంలో ఉన్న 13 సంక్లిష్ట నియమాలను మూడు సాధారణ కేటగిరీలుగా మార్చారు. కొత్త నిబంధనల ప్రకారం, సభ్యులు తమ ఖాతాలోని అర్హత ఉన్న బ్యాలెన్స్‌లో 100 శాతం వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. అయితే, సభ్యులు చక్రవడ్డీ ప్రయోజనాలు, 8.25 శాతం వడ్డీ రేటును నష్టపోకుండా ఉండాలంటే మాత్రం ఖాతాలో కనీసం 25 శాతం నిల్వలను కొనసాగించాల్సి ఉంటుంది. కాగా, యూపీఐ ఆధారిత సేవలతో ఈపీఎఫ్‌వో సేవలు బ్యాంకింగ్ స్థాయికి చేరుకుంటాయని, ఏటా వచ్చే 5 కోట్లకు పైగా క్లెయిమ్‌ల ప్రాసెసింగ్ భారం తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు.




# చివరి దశకు భారత్-ఇయు వాణిజ్య ఒప్పందం

**ఈ నెలలోనే సంతకాలు**

అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితి కొనసాగుతున్న నేపథ్యంలో పెట్టుబడులు, ఎగుమతుల అవకాశాలు దెబ్బతింటున్నాయి. దీంతో యూరోపియన్ యూనియన్ (ఇయు)తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు మన దేశం సంప్రదింపులు కొనసాగిస్తోంది. వాణిజ్య ఒప్పందంలో మొత్తం 24 అధ్యాయాలు ఉండగా, వాటిలో 20 అధ్యాయాలపై భారత్, ఇయు సంతకాలు చేశాయని వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ చెప్పారు. ఈ నెలాఖరులో ఇయు నేతలు భారత్‌లో పర్యటిస్తారు. దానికి ముందే ఒప్పందాన్ని ఖరారు చేసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు అంటోనియో లూయిస్ శాంటోస్ డ కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వన్ డర్ లెయాన్ ఈ నెల 26న జరిగే గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. 27న జరిగే 16వ భారత్ ఇయు సదస్సుకు వారు సహ అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

# కృష్ణా జిల్లాలో సంచలనం.. కోటి రూపాయల కోడి పందెం

మొదటి పేజీ తరువాయి.....

హైదరాబాద్‌కు చెందిన జినెక్స్ అమర్ కోడి విజయం సాధించి కోటి రూపాయలు దక్కించుకుంది. ప్రత్యర్థి కోడిని ఓడించిన జినెక్స్ అమర్ కోడి. ఈ పందెంలో పాల్గొన్న కోళ్లల్లో హైదరాబాద్‌కు చెందిన జినెక్స్ అమర్ కోడి కృష్ణా జిల్లాకు చెందిన జాట్టు సుబ్రమణ్యం కోడి మధ్య తీవ్ర పోటీ నెలకొంది. కాసేపు ఉత్కంఠగా సాగిన పోరులో చివరికి జినెక్స్ అమర్ కోడి ప్రత్యర్థి కోడిని ఓడించి విజయం సాధించింది. దీంతో పందెం మొత్తం అమర్ వర్గం ఖాతాలో పడింది. కోటి రూపాయలు కోల్పోయిన జాట్టు సుబ్రమణ్యం.ఈ కోడి పందెంలో ఓటమి పాలైన జాట్టు సుబ్రమణ్యం ఏకంగా కోటి రూపాయలు నష్టపోయారు. ఈ విషయం పందెం ముగిసిన తర్వాత వారి వర్గాల్లో తీవ్ర చర్చ జరిగింది. ఈ సంఘటన కోడి పందేల వెనుక జరుగుతున్న భారీ ఆర్థిక లావాదేవీలకు నిదర్శనంగా మారింది. లక్షల్లో పై పందాలు.కోటి రూపాయల ప్రధాన పందెంతో పాటు చుట్టుపక్కల వారు, వివిధ వర్గాల మధ్య లక్షల రూపాయల్లో పై పందెలు జరిగినట్లు సమాచారం. ఒక్కో రౌండ్‌కు లక్షల రూపాయలు చేతులు మారినట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. ముసుగు కోడి పందెంగా నిర్వహణ. ఈ పందెం ముసుగు కోడి పందెంగా నిర్వహించారు. బయటకు పెద్దగా సమాచారం లీక్ కాకుండా పరిమిత వ్యక్తుల మధ్యే ఈ పందెం జరిగినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ ఈ కోడి పందెం విషయం బయటకు రావడంతో జిల్లావ్యాప్తంగా సంచలనంగా మారింది. వీఐపీలకు అడ్రస్‌గా కేసరపల్లి బరి. కేసరపల్లి బరి ఈ ఏడాది వీఐపీలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. కేవలం కృష్ణా జిల్లా నుంచే కాకుండా హైదరాబాద్, భీమవరం, బెంగళూరు నుంచి కూడా ప్రముఖులు ఈ పందాలను వీక్షించడానికి తరలివచ్చారు. పోలీసులు ఆంక్షలు విధించినప్పటికీ, కొంతమంది నేతల అండదండలతో ఈ పందాలు బహిరంగంగానే సాగాయి. పందెం సందర్భంగా హై–టెక్ బరులు, బౌన్సర్లు, ప్రత్యేక స్క్రీన్లు ఏర్పాట్లు చేశారు. కోడి పందేలపై ప్రశ్నలు. సంక్రాంతి సమయంలో కోడి పందేలపై నిషేధం ఉన్నప్పటికీ ఇంత భారీగా పందెలు జరగడం పోలీసు నిఘాపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఈ ఘటనపై అధికారులు ఎలా స్పందిస్తారన్నది చర్చనీయాంశంగా మారింది.

# ఆధార్ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్, ఇ-మెయిల్ ఎలా వెరిఫై చేయాలంటే

మొదటి పేజీ తరువాయి.....

సులభంగా పొందడానికి సాయపడుతుంది. ఇవి లింక్ లేకపోతే మిస్‌యూజ్ రిస్క్ పెరుగుతుంది.. సర్వీసెస్‌లో సమస్యలూ వస్తాయి. ఆధార్ వెరిఫికేషన్ ఎందుకు అవసరం? అలర్ట్స్, అప్‌డేట్స్ సమయానికి అందుతాయి. ఆన్‌లైన్ సర్వీసెస్ (బ్యాంకింగ్, సబ్సిడీలు మొదలైనవి) సులభంగా యాక్సెస్ చేయవచ్చు. పర్సనల్ ఇన్ఫర్మేషన్ సేఫ్‌గా ఉంటుంది. ముందుగా ఇవి చెక్ చేసుకోండి: 12–డిజిట్ ఆధార్ నంబర్ రెడీగా ఉంచుకోవాలి. వెరిఫై చేయాలనుకున్న మొబైల్ నంబర్/ఇ–మెయిల్ యాక్టివ్‌గా ఉండాలి. స్టేబుల్ ఇంటర్నెట్ కనెక్షన్ ఉండటం అవసరం. మొబైల్ నంబర్ వెరిఫై చేయడం (స్టెప్–బై–స్టెప్): అధికారిక వెబ్‌సైట్‌కు వెళ్లండి: మీ 12–డిజిట్ ఆధార్ నంబర్ ఎంటర్ చేయండి. వెరిఫై చేయాలనుకున్న మొబైల్ నంబర్ ఎంటర్ చేయండి. క్యాప్చా పూర్తి చేసి క్లిక్ చేయండి. మీ మొబైల్‌కు వచ్చిన ఎంటర్ చేయండి. సక్సెస్ అయితే కన్ఫర్మేషన్ మెసేజ్ వస్తుంది.. మీ నంబర్ ఆధార్‌తో లింక్ అయిందని తెలుస్తుంది. ఈ–మెయిల్ ఐడీ వెరిఫై చేయడం (స్టెప్–బై–స్టెప్):పైనే చెప్పిన సెలెక్ట్ చేయండి. ఆధార్ నంబర్ ఎంటర్ చేయండి. వెరిఫై చేయాలనుకున్న ఇ–మెయిల్ ఐడీ ఎంటర్ చేయండి. క్యాప్చా పూర్తి చేసి క్లిక్ చేయండి. ఇ–మెయిల్ ఇన్‌బాక్స్‌లో వచ్చిన చెక్ చేసి ఎంటర్ చేయండి.సక్సెస్ మెసేజ్ వస్తుంది. లింక్ లేకపోతే ఏమి చేయాలి? ఆన్‌లైన్: పోర్టల్‌లో ఆప్షన్ ఉపయోగించి అప్‌డేట్ చేయండి(ఫ్రీ సర్వీస్ కావొచ్చు). ఆఫ్‌లైన్: సమీప ఆధార్ సేవా కేంద్రానికి వెళ్లి ఆధార్ కార్డ్ + ఐడీ ప్రూఫ్‌తో అప్‌డేట్ చేయండి. ఈ ప్రాసెస్ చాలా సింపుల్ ఇంకా ఫాస్ట్.. కొన్ని నిమిషాల్లోనే పూర్తవుతుంది. మీ ఆధార్ సర్వీసెస్ స్మూత్‌గా ఉండాలంటే సాధ్యమైనంత త్వరలో వెరిఫై చేసుకోవడం బెటర్.

# సీనియర్ నటి శారదకు ప్రతిష్ఠాత్మక పురస్కారం

పల్లె వెలుగు



ప్రముఖ నటి శారదకు కేరళ ప్రభుత్వ అత్యున్నత జేసీ డేనియల్ అవార్డు. మలయాళ చిత్రసీమకు చేసిన జీవితకాల సేవలకు ఈ గౌరవం. అవార్డు కింద రూ. 5 లక్షల నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక. మూడుసార్లు జాతీయ ఉత్తమ నటిగా నిలిచిన శారద. ఆంధ్రప్రదేశ్‌లోని తెనాలిలో జన్మించిన శారద. తెలుగు గడ్డపై పుట్టి, దక్షిణ భారత చిత్రసీమలో తన నటనతో చెరగని ముద్ర వేసిన ప్రముఖ నటి శారద అరుదైన గౌరవం అందుకున్నారు. మలయాళ చిత్ర పరిశ్రమకు ఆమె చేసిన జీవితకాల సేవలకుగాను కేరళ ప్రభుత్వ అత్యున్నత సినీ పురస్కారమైన 'జేసీ డేనియల్ అవార్డు–2024'కు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని కేరళ సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి సాజి చెరియన్ శు క్రవారం తిరువనంతపురంలో అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేస్తారు. జనవరి 25న తిరువనంతపురంలో జరిగే కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవంలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ చేతుల మీదుగా శారద ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. ప్రముఖ గీత రచయిత, 2017 జేసీ డేనియల్ అవార్డు గ్రహీత శ్రీకుమరన్ తంబి అధ్యక్షతన ఏర్పాటైన జ్యూరీ శారదను ఈ పురస్కారానికి ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. , సినీ నిర్మాత బాలు కిరియత్ సభ్యులుగా, కేరళ రాష్ట్ర చలనచిత్ర అకాడమీ కార్యదర్శి సి. అజోయ్ కన్వీనర్‌గా వ్యవహరించారు. శారద అసాధారణ ప్రతిభ కలిగిన నటి అని, తన నటనతో మలయాళ చిత్రసీమకు రెండు జాతీయ ఉత్తమ నటి అవార్డులను అందించారని జ్యూరీ కొనియాడింది. 1960ల నుంచి రెండు దశాబ్దాల పాటు మలయాళీ మహిళల జీవితాలను తెరపై ఆవిష్కరించి, ఆ పాత్రలకు జీవం పోశారని ప్రశంసించింది. ఆనాటి మహిళల బాధ, సహనం, భావోద్వేగాలను తన అద్భుతమైన నటనతో కళ్ళకు కట్టారని జ్యూరీ అభిప్రాయపడింది.

# ధరలు ఉన్నా దిగుబడులు లేవు



వర్షాలు, ప్రకృతి విపత్తులతో దెబ్బతిన అరటి తోటలు. రాజమహేంద్రవరం ప్రతినిధి : వర్షాలు, ప్రకృతి విపత్తులతో అరటి రైతులు నిండా మునిగిపోయారు. దక్కిన కాస్త పంటకు టన్ను రూ. ఐదు వేలు పలకడంతో మరింత నిరాశకు గురయ్యారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధరలేకపోవడంతో కొంతమంది రైతులు పంటను తొలగించారు. మరికొందరు అరటి గెలలను రోడ్డు పక్కన పడేశారు. ప్రస్తుతం పండుగ సీజన్లు కావడంతో కాస్తంత ధర పెరిగినా దిగుబడి లేదు. ఇతర రాష్ట్రాల్లో ఒక్కసారిగా డిమాండ్ పెరగడంతో మార్కెట్‌లో ప్రస్తుతం టన్ను రూ.15 వేల నుంచి రూ.16 వేల వరకూ హోల్‌సేల్ వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు.

# మట్టిలో మాణిక్యం అంటే ఇదే

-గల్లి నుంచి ఢిల్లీకి ఎదిగిన కలపరి యువకుడు.
-ఊరికి బస్సు సౌకర్యం లేదు.
-మనోడు ఢిల్లీ దాకా ఎదిగాడు.
-సౌత్ సెంట్రల్ రైల్వే జెడ్.ఆర్. యు.సి.సి.
-సభ్యుడిగా కలపరి యువకుడు.
-ఘనంగా గ్రామస్తులు సన్మానం.





ఆదోని (పల్లె వెలుగు):
ఆస్పరి మండలం యాటకల్లు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మజార గ్రామమైన ఓ చిన్న గ్రామం కలపరి. మొత్తం జనాభా 500 మించి ఉండరు. అసలు గ్రామానికి సరైన బస్సు సౌకర్యం కూడా లేదు. మారుమూల గ్రామమైనప్పటికీ గల్లీ నుండి ఢిల్లీ దాకా ఆ ఊరి పేరును వినిపించిన ఘనత అదే గ్రామానికి చెందిన కురువ వీరేష్ కి దక్కిందని చెప్పవచ్చు. గ్రామంలో కురువ సామాజిక వర్గానికి చెందిన కురువ కిష్టప్ప కుమారుడు కురువ వీరేష్ సౌత్ సెంట్రల్ జెడ్ ఆర్. యు. సి. సి కమిటీ సభ్యుడుగా ఎన్నికయ్యాడు. ఎన్నికైన వీరేష్ గురువారం సొంత గ్రామానికి రావడంతో గ్రామంలో గ్రామస్తులు వీరేష్ ను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కురువ వీరేష్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశాన్ని రైల్వే మంత్రిత్వ శాఖ వారు నేరుగా తనకు అందించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి ఆదేశాల మేరికే తనను సభ్యుడుగా నియమించారని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవి ఇవ్వడంతో తనపై మరింత బాధ్యత పెంచారని తాను బాధ్యతగా ఈ పదవి చేపడతానని తెలిపారు. తాము ముఖ్యంగా రైల్వే సౌకర్యాలు ప్రయాణికుల సమస్యలు మెరుగుదల వంటి అంశాలపై ఎప్పటికప్పుడు రైల్వే శాఖ అధికారులకు నివేదికలు అందించడం ప్రధాన లక్ష్యం అని తెలిపారు. భారత రైల్వే చట్టం ప్రకారం ఈ కమిటీలు ప్రతి జోన్ లో కూడా ఉంటాయని తెలిపారు. రైలు ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను రైల్వే అధికారులు దృష్టికి తీసుకోవడంలో తమ బాధ్యత ఎంతో ఉంటుందని, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే ఈ కమిటీ లక్ష్యమని తెలిపారు. చాలా క్యాటగిరీల కింద ఈ నామినేట్ పదవులు కేటాయిస్తారని తనను రైల్వే శాఖ మంత్రి కేటగిరి కింద ఎన్నికైనట్లు తెలిపారు. తాము ఈ పదవిలో రెండేళ్లు పాటు కొనసాగుతామని పేర్కొన్నారు. త్వరలోనే తాను అధికారులతో గుంతకల్ జంక్షన్ లో పర్యటిస్తానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుండి తనకు ఈ అవకాశం లభించడం ఎంతో గర్వంగా భావిస్తున్నానని, ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కూడా రుణపడి ఉంటానని పేర్కొన్నారు. మారుమూల గ్రామం నుండి తనకు ఈ అవకాశం లభించడం వెనక తన తండ్రి కిష్టప్ప కృషి ఎంతో ఉందని పేర్కొన్నారు.

# కాలవల మురుగునీరుతో జలమయమైన రోడ్డు



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
నంద్యాల పట్టణంలోని స్థానిక 17వ వార్డు విశ్వనగర్ కాలనీ గాయత్రి గుడి ఎదురుగా గల రోడ్డు మురికి కాలువల ద్వారా రోడ్ల వెంట మురుగునీరు ప్రవహిస్తూ దుర్వాసనతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు.సంక్రాంతి పండుగ వేళ రోడ్ల వెంట మురుగునీరు ప్రవహించడం వల్ల సంక్రాంతి ముగ్గులు వేసుకోవడానికి కాలనీవాసులు ఇబ్బందులకు గురి అయ్యారు.గతంలో చాలాసార్లు గ్రీవెన్స్ ద్వారా మున్సిపల్ కమిషనర్ కి కలెక్టర్ ఆఫీస్ నందు ఎన్నిసార్లు అర్జీలు పెట్టుకున్న ఇంతవరకు సమస్యకు పరిష్కారం దొరకలేదని కాలనీవాసులు వాపోతున్నారు. గతంలో పెట్టిన అర్జీలకు సమాధానంగా మున్సిపల్ అధికారులు వచ్చి ఎంక్వయిరీ చేశామని, మాకు వాట్సాప్ మెసేజ్ ద్వారా మున్సిపల్ అధికారులు తెలుపారు. కానీ ఇంతవరకు ఆ సమస్య సమస్య గానే ఉన్నది? మా వార్డ్ శానిటేషన్ సెక్రటరీ కి శానిటేషన్ గురించి కాలనీవాసులు కాలువలు పొంగిపొర్లుతున్న విషయాలను విన్నవించుకుంటే మాకు సంబంధం లేదు, అది మున్సిపల్ ఆఫీసుకు సంబంధించినదని కాలనీవాసులకు చెప్పడం జరుగుతున్నది. ఏదేమైనా సంక్రాంతి పండగ రోజున మహా నగరాల నుంచి, పల్లెటూర్లో నుంచి పండగ సెలవులకు వచ్చిన బంధువుల కూడా ఏమిటి ఇలా రోడ్లపై మురుగు నీరు ప్రవహిస్తుందని, ఇది నంద్యాల జిల్లా కదా అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు? ఈ మురుగు కాలువల ప్రవహిస్తున్న ప్రక్కనే గవర్నమెంట్ స్కూలు ఉన్నది. అలాగే మురుగునీరు ప్రవహిస్తున్న రోడ్డు ప్రక్కనే గవర్నమెంట్ స్కూల్ పిల్లల బాత్రూంలు, లెట్రిన్లు ఉన్నవి. మా కాలనీ వాసులకు మరియు స్కూలు విద్యాలయం పిల్లల సమస్య పరిష్కరించవలసిందిగా కాలనీవాసులు స్కూలుకు పంపించే తల్లిదండ్రులు మున్సిపల్ అధికారులను విన్నవించుకుంటున్నారు. ఏది ఏమైనా మున్సిపల్ అధికారులను కాలనీవాసులో విన్నవించుకోను విషయం ఏమనగా కాలవల నుంచి వచ్చే మరుగు నీరును ప్రస్తుతానికి తీయించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని మున్సిపల్ అధికారులను కాలనీవాసులు కోరుకుంటున్నారు. ఈ మురుగు కాలవల దుర్వాసన వలన అక్కడ ఉన్నటువంటి చిన్నపిల్లలకు, ముసలి వాళ్లకు రోగాలు వచ్చే అవకాశాలు ఉంటాయి కాబట్టి దీనికి తక్షణ కార్యక్రమంగా ఈ సమస్యను పరిష్కారం దిశగా చేయాలని మున్సిపల్ అధికారులను కాలనీవాసులు విన్నవించుకుంటున్నారు.

# నంద్యాలలో వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
నంద్యాల పట్టణంలో సంక్రాంతి పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. ధనుర్మాస ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని, సంజీవనగర్ గేటు వద్ద వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. కనులవిందుగా జరిగిన ఈ రథోత్సవ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎన్ఎండి ఫిరోజ్ స్వామివారిని దర్శించుకుని, నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తుల జయజయధ్వానాల మధ్య ఆయన రథాన్ని లాగి ఉత్సవాన్ని ప్రారంభించారు.(ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ రథోత్సవం నంద్యాల పట్టణ వీధుల్లో ఆధ్యాత్మిక శోభను నింపిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల అశోక్ కుమార్, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పరి సురేష్ కుమార్, సాయిరాం రాయల్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక టీడీపీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళా మృతి





పాణ్యం జనవరి 16 పల్లె వెలుగు :
గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ మహిళా మృతి చెందింది. ఈ ఘటన మండలంలోని తమ్మరాజుపల్లె దగ్గర జాతీయ రహదారి – 40 పై శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఈ మేరకు పోలీసులు, స్థానికులు అందించిన వివరాల ప్రకారం తమ్మరాజుపల్లె గ్రామానికి చెందిన రత్నమ్మ (60) అనే మహిళ శుక్రవారం తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్లి తిరిగి జాతీయరహదారి దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లిపోయింది. ఈ ఘటనలో మహిళా అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన మహిళ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఢీ కొట్టి వెళ్లిన వాహనం కోసం పోలీసులు జాతీయ రహదారిపై ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అక్రమ ఇసుక దందా నిలిపివేత

అక్రమ ఇసుక దందా పై విచారణ చేసిన మైనింగ్ అధికారులు.
పల్లె వెలుగు కథనానికి స్పందించిన మైనింగ్ అధికారులు.



ఆదోని (పల్లె వెలుగు):
ఆదోనిలో అక్రమ ఇసుక దందా పై పల్లె వెలుగు దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన సంబంధిత మైనింగ్ అధికారులు విచారణ చేపట్టి అక్రమ డంపులను పరిశీలించి అక్రమ నిల్వలను నిలిపివేశారు. తుంగభద్ర నది నుండి ఇసుకను ఆదోనికి తరలించి ఒక డంపుగా ఏర్పడుతూ చేసుకుని అధిక రేట్లకు అమ్మకాలకు అక్రమంగా ఇసుకను డప్పు చేసే అధిక రేట్లకు అక్రమార్జనకు పాల్పడిన వారి అమ్మకాలకు బ్రేకులు పడినట్టేనా!?

# సరదాగా ముగిసిన సెటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

క్రీడలతో స్నేహపూరిత వాతావరణం, ఎస్సై శ్రీకాంత్
గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులుఅందిస్తున్న ఎస్ఐ



దొర్నిపాడు జనవరి 16 పల్లె వెలుగు న్యూస్
దొర్నిపాడుమండలంలోని బురారెడ్డి పల్లెగ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు న్యాయవాది కాకర్ల రమేష్ చౌదరి ఆధ్వర్యంలో సరదాగాసెటిల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు, క్రీడా పోటీలకు ఎస్ఐ శ్రీకాంత్ ను ఆహ్వానించారు, ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ,పల్లెల్లోక్రీడలు నిర్వహించడం పట్ల స్నేహపూరిత వాతావరణం నెలకొంటుందని ఎస్ఐశ్రీకాంత్ అన్నారు,ప్రస్తుతం చాలా మంది మొబైల్ గేమ్స్కు అలవాటు పడి శారీరక శ్రమకు దూరం అవుతున్నారని, పల్లెల్లో ఇలాంటి క్రీడలు నిర్వహించడం మంచిదన్నారు. అనంతరం గెలిపొందిన జట్లకు రూ.5.016. రూ.3,016 రూ.2,016 నగదు బహుమతులను అందజేశారు. ఆర్గనైజర్ కాకర్ల శ్రీను, పుల్లారెడ్డి, బాస్కర్ నాయుడు, మోహన్ రావు, డాక్టర్ సుదర్శన్ రెడ్డిమల్లికార్జునరెడ్డి, రాజేష్, నాగేశ్వరావు, నారపు రెడ్డి బాలపెద్దయ్య, ఉసేన్వలి. గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

# 19 నుండి ఉచిత పశు వైద్య శిబిరాలు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 16:
ఈనెల 19 నుండి 31వ తేదీ వరకు బండి ఆత్మకూరు మండలంలో ఉచిత పశు వైద్య శిబి రాలను నిర్వహిస్తున్నట్లు పశు వైద్యాధికారి అనూష శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిబిరాల్లో పశువులకు చికిత్సలు గర్భకోశ వ్యాధి చికిత్సలు నట్టల నివారణ మందులు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందని అన్నారు రైతు సోదరులు పశుపోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈనెల 19న బండి ఆత్మకూరు, సింగవరం, 20న ఎర్రగుంట్ల, ఈర్ణపాడు, 21న భోజనం సోమయాజులపల్లి 22న పరమటూరు కాకనూరు, 23న పెద్ద దేవలాపురం, వెంగళరెడ్డిపేట, 24న నారాయణపురం, కడమల కాలువ 27న చిన్నదేవలాపురం, బి కోడూరు 28న సంత జూటూరు, ఏ కోడూరు, 29న లింగాపురం, మణికంఠపురం,, 30న గాలి చెన్నయ్యపాలెం, రామాపురం, 31న పార్నపల్లె గ్రామాలలో ఉచిత పశు వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని పశువైద్యాధికారి అనూష పేర్కొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
శనివారం 17-01-2026

# 18న ఆత్మకూరులో మెగా రక్తదాన శిబిరం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 16:**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఈనెల 18న ఆత్మకూరులో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఆత్మకూరు గౌడు సెంటర్ నందు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించిన అనంతరం ఉదయం 9. 30 గంటలకు ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదానం శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ శిబిరానికి పార్టీ శ్రేణులు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు హాజరై రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కార్యాలయం నుండి శుక్రవారం ప్రకటన విడుదల చేశారు.

# పండుగల సందర్భంగా క్రికెట్ పోటీలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 16:**
బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలో సంక్రాంతి పండుగ తో పాటు మౌలాలి స్వామి సరిహద్దు సందర్భంగా క్రికెట్ పోటీలను నిర్వహించారు. లింగాపురం గ్రామ యువత ఆధ్వర్యంలో క్రికెట్ తో పాటు కబడ్డీ పోటీలను కూడా నిర్వహించారు. క్రికెట్ లో ప్రథమ స్థానం సాధించిన ఇర్ఫాన్ టీంకు నిర్వాహకులు ముజీబ్ అమీర్అహ్మద్,దర్జీ సద్దాం హుస్సేన్ 5000 బహుమతిని అందజేశారు.రెండో స్థానంలో నిలిచిన శివచంద్రుడు టీంకు 2000 అందజేశారు కబడ్డీ పోటీలలో మొదటి స్థానంలో గెలుపొందిన క్రేజీ బాయ్స్ టీంకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. లింగాపురం గ్రామంలో ప్రతి పండుగ సందర్భంగా సంతోషకరమైన వాతావరణంలో గ్రామస్థాయిలో పోటీలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో యువకులు మా భాష, సన్మాల శ్రీను, వడ్డే శ్రీను భరత్, దాదా, మదార్ వలి, సైఫు,జమాల్,అంజాద్, అన్సర్, మహబూబ్ తో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాల్లో మౌనంగా మాయమవుతున్న పూర్వకళలు, హరిదాసులు, గంగిరెద్దులు ఎక్కడ





**కొలిమిగుండ్ల విలేకరి( పల్లె వెలుగు న్యూస్ )రిపోర్టర్:-**
సంక్రాంతి పండుగ అంటే పల్లెల్లో ఒకప్పుడు కళకళలాడే సంప్రదాయాలు గుర్తుకు వస్తాయి. ఇంటింటా హరిదాసుల కీర్తనలు, వీధివీధిన గంగిరెద్దుల సందడి ఇవన్నీ అప్పటి పండుగల ప్రత్యేక ఆకర్షణలు. కానీ నేడు కాలంతో పాటు జీవనశైలి మారడంతో ఈ పూర్వకళలు నెమ్మదిగ కనుమరుగవుతున్నాయి. హరిదాసులు,భక్తి సంప్రదాయానికి ప్రతీక హరిదాసులు సంక్రాంతి సందర్భంగా విష్ణు నామస్మరణ చేస్తూ, భాగవత కీర్తనలు పాడుతూ ఇంటింటికి వచ్చి ఆశీర్వచనాలు ఇచ్చేవారు. ధనుర్మాసం ముగింపు, కొత్త పంట ఇంటికి వచ్చే ఈ సమయంలో హరిదాసుల దర్శనం శుభప్రదమని ప్రజలు నమ్మేవారు. కానీ నేడు పట్టణీకరణ, యువత ఆసక్తి లేకపోవడం, ఆర్థికఇబ్బందుల కారణంగా హరిదాసుల సంఖ్య బాగా తగ్గిపోయింది. కొద్ది గ్రామాలు, దేవాలయాలకే ఈ సంప్రదాయం పరిమితమైంది. గంగిరెద్దులు, రైతు సంస్కృతికి జీవంత చిహ్నం. సంక్రాంతి పండుగలో గంగిరెద్దుల పాత్ర ఎంతో ప్రత్యేకం. బాగా అలంకరించిన ఎద్దులతో కళాకారులు వీధుల్లో ప్రదర్శనలు ఇస్తూ, పాటలు పాడుతూ ప్రజలను అలరించేవారు. ఇది రైతు జీవనానికి, పశుసంపదకు ఇచ్చే గౌరవానికి ప్రతీకగా భావించేవారు. కానీ నేడు వ్యవసాయ యంత్రాలు పెరగడం, పట్టణ జీవితం, ఆదరణ తగ్గడం వల్ల గంగిరెద్దుల కళ కూడా అంతరించిపోతున్న దశకు చేరింది. సంప్రదాయాల సంరక్షణ అవసరం. హరిదాసులు, గంగిరెద్దులు కేవలం వినోదం కాదు,అవి మన సంస్కృతి, ఆచారాలకు ప్రతిరూపాలు. ఈ కళలను కాపాడేందుకు ప్రభుత్వం, సాంస్కృతిక సంస్థలు, అలాగే సమాజం ముందుకు రావాల్సిన అవసరం ఉంది. లేదంటే రాబోయే తరాలకు ఇవి పుస్తకాలలో మాత్రమే మిగిలే ప్రమాదం ఉంది.

# నంద్యాల టీడీపీ కార్యాలయంలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

-గంగిరెద్దుల విన్యాసాలు, సంప్రదాయ వేడుకలతో సందడి.
-నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు
-తెలిపిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ (మంత్రి ఫరూక్ క్యాంప్) కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకల్లో పార్టీ శ్రేణులు, నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన గంగిరెద్దుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డోలు సన్నాయి వాయిద్యాల మధ్య గంగిరెద్దులు చేసిన ప్రదర్శనలు తిలకించిన వారిని అలరించాయి. మన పల్లెటూరి సంప్రదాయాన్ని పట్టణ నడిబొడ్డున పునఃసృష్టించడంతో కార్యాలయం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ, ముఖ్యంగా నంద్యాల నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు ప్రతి ఇంట్లో సుఖసంతోషాలను నింపాలని ఆయన ఆకాంక్షించారు. మన ఆచార వ్యవహారాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ కలిసికట్టుగా పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్, మాజీ కౌన్సిలర్లు శివశంకర్ యాదవ్, అజ్మీర్, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పరి సురేష్ కుమార్, జోసఫ్, నాగేశ్వరరావు, సాయిరాం రాయల్, మంజుల సుబ్బరాయుడు, మరాఠీ సూరి, తిమ్మయ్య, గుద్దేటి వెంకటేశ్వర్లు మరియు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రైతు లోగిళ్లలో ‘సంక్రాంతి’ సంబరాలు నిండాలి: జిల్లా ప్రజలకు నేతల శుభాకాంక్షలు





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
తెలుగు వారి అతిపెద్ద పండుగ సంక్రాంతిని పురస్కరించుకొని జిల్లాలోని బీజేపీ నేతలు ప్రజలకు, రైతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు ప్రతి ఇంట్లో సుఖశాంతులను నింపాలని ఆకాంక్షించారు. రైతులకు పంట సిరి రావాలి: ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. “సంక్రాంతి అంటేనే పంట చేతికి వచ్చే సమయం. ధాన్యలక్ష్మి రైతు గడపలోకి వచ్చే ఈ శుభ తరుణంలో, కర్షకులందరూ సంతోషంగా ఉండాలి. పాత కష్టాలను భోగి మంటల్లో దహనం చేసి, కొత్త ఆశలతో సంక్రాంతిని జరుపుకోవాలి“ అని పిలుపునిచ్చారు. ‘పల్లె వెలుగు’ పత్రికకు ప్రత్యేక అభినందనలు: అదేవిధంగా, జిల్లా ప్రజల గొంతుకగా నిలుస్తున్న ‘పల్లె వెలుగు’ దినపత్రిక యజమాన్యానికి, పాఠకులకు వారు ప్రత్యేకంగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక, రాజకీయ రంగాల్లో నెలకొన్న సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ‘పల్లె వెలుగు’ పత్రిక చేస్తున్న కృషిని వారు కొనియాడారు. ప్రజల పక్షాన నిలబడి మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి రెడ్డి పాణ్యం కోఆర్డినేటర్, మరియు పొలంకి రామస్వామి స్టేట్ కార్యవర్గ సభ్యులు, రవితేజ భారత జనతా పార్టీ కర్నూల్ ఈసీ నెంబర్, నాగేంద్రుడు పల్లె వెలుగు బ్యూరో, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి వేళ సురక్షిత ప్రయాణం.. ట్రాఫిక్ నిబంధనలు పాటించండి: కర్నూలు ట్రాఫిక్ పోలీసుల విజ్ఞప్తి





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతిని పురస్కరించుకుని ప్రజలందరికీ కర్నూలు జిల్లా ట్రాఫిక్ పోలీసులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ సీజన్‌లో ప్రజలు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని వారు కోరారు. ట్రాఫిక్ పోలీస్ అధికారి మాట్లాడుతూ పలు కీలక సూచనలు చేశారు: హెల్మెట్ తప్పనిసరి: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. గత ఏడాది హెల్మెట్ లేకపోవడం వల్ల జరిగిన ప్రమాదాల్లో అనేక ప్రాణాలు కోల్పోవడం జరిగిందని, ఈ పండుగకు అందరూ క్షేమంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. సీట్ బెల్ట్ ప్రాముఖ్యత: కార్లలో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలి. ప్రమాదం జరిగినప్పుడు కార్లోని ఎయిర్ బ్యాగులు (గాలితిత్తులు) తెరుచుకోవాలంటే సీట్ బెల్ట్ పెట్టుకోవడం అనివార్యమని ఆయన గుర్తు చేశారు. మద్యం సేవించి వాహనం నడపవద్దు: పండుగ సంతోషంలో పొరపాటున కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ఇది మీ ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు అని హెచ్చరించారు. కుటుంబ సభ్యుల కోసం జాగ్రత్త: ఇంట్లో భార్యాబిడ్డలు, తల్లిదండ్రులు మీ కోసం ఎదురుచూస్తుంటారని, వారిని దృష్టిలో ఉంచుకుని నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని కోరారు. పంట చేతికొచ్చిన ఈ సంతోష సమయంలో ఆటపాటలతో, ఆత్మీయులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, మల్లికార్జున, నాగేంద్రుడు పల్లె వెలుగు కర్నూలు బ్యూరో తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలు, డ్రగ్స్, బెట్టింగ్ యాప్ లకు దూరంగా ఉండాలి

**-ఆదోనిలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కబడ్డీ ఆటల పోటీలు.**

ఆదోని (పల్లె వెలుగు):
సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ డి వై ఎఫ్ ఐ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలోని తిక్క స్వామి దర్గా ఏరియా నందు గత రెండు రోజుల నుండి నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్ విజేత ఆర్ సి బాయ్స్ క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులను సిఐటియు జిల్లా నాయకులు ఈరన్న డివైఎఫ్ఐ మాజీ నాయకులు లక్ష్మన్న, జిల్లా ఉపాధ్యక్షులు వీరేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి, కాలనీ పెద్దలు ఈరప్ప చేతుల మీదుగా యువ క్రీడాకారులకు ఇవ్వడం జరిగింది. అనంతరం వీరు మాట్లాడుతూ చాలా ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు ప్రతి సంవత్సరం నిర్వహించుకోవడం సంతోషకరమని వారు తెలిపారు. శారీరక క్రీడలు ఆడటం వల్ల



ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండడానికి ఉపయోగ పడుతుందని అందుకే రోజు మొబైల్ గేమ్స్ ను మానేసి, శారీరక క్రీడలు ఆడాలని పిలుపునిచ్చారు. క్రికెట్,కబడ్డీ ఏదైనా ఆటలు నిర్వహించుకోవడానికి యువతీ,యువకులకు స్థానికంగా ఎటువంటి మైదానాలు లేక సొంత స్థలాలలోనే ఆడుకుంటున్నారని వారు తెలిపారు. స్థానికంగా యువత ఆటలు నిర్వహించుకోవడానికి మైదానాలను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితులలో యువత మత్తు పదార్థాలు డ్రగ్స్, గంజాయి వంటి చెడు వ్యసనాలకు బానిసై వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని ఇది చాలా ప్రమాదకరమని వారు వివరించారు. పి వై ఎఫ్ ఐ, ఎస్ ఎఫ్ ఐ సంఘాలు మాత్రం యువతను మంచి మార్గంలో నడిపించడానికి వారి జీవితాల బాగు కోసం డ్రగ్స్ కు వ్యతిరేకంగా ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలు చేపట్టరని, భవిష్యత్తులో ఆ కార్యక్రమాలు కొనసాగిస్తామని వారు తెలిపారు. అలాగే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా శాఖలో ఉన్న అన్ని ఖాళీ పోస్టులను భర్తీ చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ చేపట్టే అన్ని కార్యక్రమాలలో యువతీ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాలని యువకులు వినోద్, వీరేష్, నాగరాజు, కైలాష్, కుమార్, కార్తీక్, మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# పుల్లూరు టోల్ గేట్ వద్ద రోడ్డు ప్రమాదం: గుర్తు తెలియని వ్యక్తి మృతి

**ద్విచక్ర వాహనం ఢీకొని అక్కడికక్కడే దుర్మరణం**
**మృతుని చేతిపై 'ఓం', అని పచ్చబొట్టు**
**గుర్తించిన వారు ఉంటే సంప్రదించాలని పోలీసుల కోరిక**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



కర్నూలు సమీపంలోని పుల్లూరు టోల్ గేట్ వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. కర్నూలు తాలూకా పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. జనవరి 15వ తేదీ రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో పుల్లూరు టోల్ గేట్ సమీపంలో ఒక వ్యక్తి రోడ్డు దాటుతుండగా, వేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం అతడిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన సదరు వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుని ఆనవాళ్లు: మృతుని వయస్సు సుమారు 25 నుండి 30 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. చామన ఛాయ రంగులో ఉన్న ఆ వ్యక్తి ఎడమ చేతి మణికట్టుపై (ఓం) గుర్తుతో పాటు, అనే ఇంగ్లీష్ అక్షరాల పచ్చబొట్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. సమాచారం అందించాలి: మృతుని వివరాలు తెలిసిన వారు కానీ, బంధువులు కానీ ఉంటే వెంటనే కర్నూలు తాలూకా పోలీసులను సంప్రదించాలని కోరారు. సమాచారం ఉన్న వారు కింద పేర్కొన్న నంబర్లకు ఫోన్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు: తాలూకా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్:9121101063.తాలూకా పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్: 8919668119.

# అడవి పంది మృతదేహం లభ్యం

**-అదుపులో వేటగాళ్లు**

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 16:
అడవి పంది మృతదేహంతోపాటు వేటాడిన పలువురు వ్యక్తులను అటవీ శాఖ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. సంక్రాంతి కనుమ పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని ఫారెస్ట్ చీఫ్ కన్సర్వేటర్, ఫీల్డ్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్ ఆదేశాల మేరకు బండి ఆత్మకూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝా ఆధ్వర్యంలో గస్తీ నిర్వహిస్తున్నారు. కర్నూల్ కడప కాల్వ వెంట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తో పాటు గాలి చెన్నయ్యపాలెం సెక్షన్ ఆఫీసర్ నాగరాజు, సిబ్బంది వాహనాలను తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఒక సంచిని తీసుకొని వెళ్తూ ఉండటానికి గమనించారు. అనుమానంతో వారి ఆపి సంచిని తనిఖీ చేయగా అందులో అడవి పందిని చంపి దాని మృతదేహాన్ని తీసుకొని వెళ్తున్నట్టు గుర్తించారు. ఏపీ 40 జేజి 21 72 నంబర్ గల ఫ్యాషన్ ప్లస్ వాహనంతో నిందితులు అటవీ శాఖ అధికారులకు పట్టుపడ్డారు. బుగ్గానపల్లె పెదరాయుడు,ఎర్రగుంట్ల సుంకన్న లు గడివేముల మండలం ఉందట్ల గ్రామానికి చెందినవారుగా గుర్తించారు. ముద్దాయిలను అదుపులోకి తీసుకొని విచారిస్తే అడవిపందిని గాలి చెన్నేయ్య పాలెం సెక్షన్ లోని పరిధిలోని గల పొలాలలో చంపినట్లు గా అటవీ



అధికారులు తెలుసుకున్నారు. అడవి పంది మృతదేహాన్ని శుక్రవారం బండి ఆత్మకూరు అటవీ క్షేత్ర అధికారి కార్యాలయానికి తరలించారు. పశు వైద్యాధికారి సుమన్ అడవి పంది మృత దేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సంఘటనలో ముద్దాయిలను అదుపులోకి తీసుకొని వారిపై 1972 వన్యప్రాణి చట్టం కింద కేసు నమోదు చేసి వారిని అదు పులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝా మాట్లాడుతూ అటవీ జంతువులను వేటాడడం, జంతువుల కోసం వ్యవసాయ భూముల సమీపంలో గాని అడవిలో గాని ఉచ్చులు వేయడం, చంపిన జంతువుల మాంసం తీసుకెళ్లడం, కొనుగోలు చేయడం, వండుకోవడం వంటివి వన్య ప్రాణుల చట్టం కింద నేరంగా పరిగణిస్తామని అన్నారు. అందుకు గరిష్టంగా ఏడు



సంవత్సరాలు జైలు శిక్ష మరియు 50 వేల రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని అన్నారు. అటవీశాఖ అధికారుల అనుమతి లేకుండా అడవిలోకి ప్రవేశించడం కూడా నేరమని అక్రమంగా వెదుర్లను కలపను నరికి తరలించడం గాని, జంతువులకు హాని కలిగించేటువంటి చర్యలకు పాల్పడితే, అట్టి వారందరిని నేరస్తులుగా పరిగణించి అటవీ చట్టాల ప్రకారం కఠినంగా శిక్షలకు గురి చేస్తామని హెచ్చరించారు. అటవీ సంపద పరిరక్షణ విషయంలో ప్రజలు తమ వంతుగా సహకరించాలని నేరస్తుల వివరాలు తెలియజేసిన వ్యక్తులకు అటవీశాఖ తరఫున నజరానా అందించబడుతుందని రేంజ్ ఆఫీసర్ వివరించారు.

# జిల్లా న్యాయ సేవా అధికార సంస్థలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

**రికార్డ్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం**
**జనవరి 27 లోపు దరఖాస్తు చేసుకోవాలి**
**వివరాలు వెల్లడించిన సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో
కర్నూలు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థలో ఖాళీగా ఉన్న వివిధ రెగ్యులర్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీ బి. లీలా వెంకట శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ (అమరావతి) ఆదేశాల మేరకు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు సంస్థ అధ్యక్షులు జి. కబర్ధి సూచనలతో ఈ నియామక ప్రక్రియ చేపట్టినట్లు ఆయన వివరించారు.

**పోస్టుల వివరాలు:**
నోటిఫికేషన్ నంబర్లు 1/2026, 2/2026, 3/2026 ద్వారా కింద పేర్కొన్న పోస్టులను భర్తీ చేయనున్నారు: రికార్డ్ అసిస్టెంట్ - 01 పోస్ట్ ఫ్రంట్ ఆఫీస్ కో-ఆర్డినేటర్ - 01 పోస్ట్ డేటా ఎంట్రీ ఆపరేటర్ - 01 పోస్ట్ అర్హతలు మరియు దరఖాస్తు విధానం: ఈ పోస్టులకు కావాల్సిన విద్యార్హతలు, వయస్సు మరియు ఇతర పూర్తి వివరాలను కర్నూలు జిల్లా కోర్టు అధికారిక వెబ్సైట్లు లేదా లో సందర్శించి తెలుసుకోవచ్చు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను నిర్ణీత నమూనాలో పూర్తి చేసి, అవసరమైన ధ్రువీకరణ పత్రాలను జతపరచాలి.దరఖాస్తులను "చైర్మన్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, జిల్లా కోర్టు కాంపౌండ్, కర్నూలు" అనే చిరునామాకు రిజిస్టర్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ ద్వారా మాత్రమే పంపవలసి ఉంటుంది. దరఖాస్తులు సమర్పించడానికి జనవరి 27వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు గడువు ఉంటుందని కార్యదర్శి తెలిపారు. గడువు దాటిన తర్వాత వచ్చే దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు.

# కోనసీమను తలపించేలా సంక్రాంతి సంబరాలు

**శుక్రవారంతోముగిసిన సంక్రాంతి సంబరాలు**
**రామచంద్రాపుంలో సీతారాముల గ్రామోత్సవం**
**రామచంద్రాపురంలో తెప్పోత్సవాన్ని తిలకిస్తున్న గ్రామస్తులు**

దొర్నిపాడు జనవరి 16 పల్లె వెలుగు న్యూస్
దొర్నిపాడుమండలంలోని రామచంద్రపురం గ్రామంలో కోలసీమను తలపించేలా గ్రామ పెద్దలు ప్రజలందరూ కలసి మూడు రోజుల పాటు సాగిన సంక్రాంతి సంబరాలు చేసుకుని, శుక్రవారం ఘనంగా ముగిశాయి. బంధువులు, కొత్త అల్లుళ్లతో పల్లెలు మురిసిపోయాయి. ముచ్చటైన ముగ్గులతో స్వాగతం పలికి వివిధ రకాల పిండివంటలతో కమ్మనైన రుచులు పరిచయం చేశారు. ముఖ్యంగాఎప్పటిలాగే



గ్రామంలో సీతారముల కల్యాణం నిర్వహించి గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామస్తులంతా పెద్దసంఖ్యలో సీతారాములను దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని కొలనులో తెప్పోత్సవం నిర్వహించి సంబరాలను ముగించారు. అనంతరం ముగ్గుల పోటీలు, సరదాగా పొట్టేళ్ల,కోడిపందా లువేషధారణలు ప్రదర్శనసాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన విజేతలకు వెంకటరమణ చేతులమీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో





గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధరలు ఉన్నా దిగుబడులు లేవు

**వర్షాలు, ప్రకృతి విపత్తులతో దెబ్బతిన అరటి తోటలు**

పల్లె వెలుగు



వర్షాలు, ప్రకృతి విపత్తులతో అరటి రైతులు నిండా మునిగిపోయారు. దక్కిన కాస్త పంటకు టన్ను రూ. ఐదు వేలు పలకడంతో మరింత నిరాశకు గురయ్యారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధరలేకపోవడంతో కొంతమంది రైతులు పంటను తొలగించారు. మరికొందరు అరటి గెలలను రోడ్డు పక్కన పడేశారు. ప్రస్తుతం పండుగ సీజన్లు కావడంతో కాస్తంత ధర పెరిగినా దిగుబడి లేదు. ఇతర రాష్ట్రాల్లో ఒక్కసారిగా డిమాండ్ పెరగడంతో మార్కెట్లో ప్రస్తుతం టన్ను రూ.15 వేల నుంచి రూ.16 వేల వరకూ హోల్సేల్ వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రావులపాలెం, ఆత్రేయపురం, కొత్తపేట, అంబాజీ పేట మండలాల్లో విస్తారంగా అరటి సాగుచేశారు. తూర్పుగోదావరి జిల్లాలో కొవ్వూరు, పెరవలి, ఉండ్రాజవరం, తాళ్లపూడి తదితర మండలాల్లో కలిపి అధికారిక గణాంకాల ప్రకారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 45 వేల ఎకరాల్లో అరటి సాగవుతుంది. రావులపాలెం మార్కెట్ నుంచి ఒడిశా, తెలంగాణ, తమిళనాడు, కలకత్తా తదితర రాష్ట్రాలకు ప్రతి రోజూ 80 లారీల్లో ఎగుమతి చేస్తున్నారు.

# తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి : సిఐటియు

ఒంగోలు సిటీ పల్లె వెలుగు
విధుల నుంచి తొలగించిన మున్సిపల్ యూనియన్ నాయకులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆందోళన చేపట్టారు. నగర పాలక పారిశుధ్య మస్టర్ పాయింట్ల వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ప్రశ్నించిన యూనియన్ నాయకులపై ప్రతీకార చర్యలకు పాల్పడడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. బెదిరింపులు, దాడులతో కార్మికులను భయపెట్టే ప్రయత్నాలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పి కల్పన మాట్లాడుతూ మహిళా కార్మికులపై దాడులకు పాల్పడటం హేయమైన చర్య అని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జి శ్రీనివాసులు, నగర నాయకులు టి మహేష్, యూనియన్ నాయకులు కె శ్రీనివాసరావు తదితరులు పాల్గన్నారు.



పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
శనివారం 17-01-2026

## బద్వేల్ మార్కెట్ యార్డ్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తాం.! – ఛైర్మెన్ సుప్రజ

**పోరుమామిళ్ల, జనవరి16( పల్లె వెలుగు)**

సంక్రాంతి పండుగలో భాగమైన కనుమ పండుగ సందర్భంగా బద్వేల్ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ సుప్రజ శుక్రవారం ఆంధ్ర పత్రిక మాట్లాడారు. ముందుగా బద్వేల్ నియోజకవర్గ ప్రజలకు, కూటమి నాయకులకు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ…బద్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. పోరుమామిళ్ల పట్టణం పులివీడు వద్ద నున్న ఉప వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను పూర్తిచేసి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ విషయం గురించి జిల్లా వ్యవసాయ జెడితో కూడా చర్చించడం జరిగింది అన్నారు. బద్వేల్ పట్టణంలోని రైతు భరోసా కేంద్రం నుంచి రైతులను మార్కెట్ యార్డ్ కు తీసుకువచ్చి అక్కడ వారికి అన్ని వసతులు ఏర్పాటు చేశామని, తక్కువ ధరకు నాణ్యమైన తాజా కూరగాయలు విక్రయించేలా రైతులను సంసిద్ధపరిచామని అన్నారు. గోపవరం, తొట్టిగారిపల్లి, పోరుమామిళ్ల ప్రాంతాల్లో వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు సంబంధించి చెక్ పోస్ట్ లు ఇప్పటికే ఉన్నాయని, కొత్తగా త్వరలో కలసపాడు వద్ద కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరల పట్టికను డిస్ ప్లే చేశామని, దీనివల్ల రైతులు కంగారు పడకుండా, నష్టపోకుండా ఉండవచ్చునని ఛైర్మెన్ సుప్రజ అన్నారు. ఇక ఎరువుల విషయానికి వస్తే… రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి ఎరువుల కొరత లేదని అన్నారు. రైతులకు ఎరువులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని తరచూ పరివేక్షణ చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం మాట ఇచ్చిన విధంగానే అన్ని పథకాలను సక్రమంగా ప్రజలకు చేరవేస్తోందని అన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, గోకులం షెడ్లు, ఫ్రీబస్, ఉచిత గ్యాస్ అన్నీ కూడా ప్రజలకు చేరుతున్నాయి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అందమైన రహదారుల నిర్మాణం కూడా వేగవంతంగా జరుగుతోంది అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో చేస్తున్న అభివృద్ధి కూడా అద్భుతమన్నారు.

## ఆదోని జిల్లా సాధనకై భవిష్యత్ కార్యాచరణ

**ఆదోని (పల్లె వెలుగు):**

జిల్లా కోసం ఉద్యమ కార్యచరణ మరియు రెండు రోజుల క్రితం మంత్రులతో జరిగిన మీటింగ్ గురించి వివరించిన జేఏసీ నాయకులు. ప్రెస్ మీట్ నిర్వహించిన నాయకులు. ఆదోని భీమాస్ హోటల్ లో గల జేఏసీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. జేఏసి నాయకులు రఘురామయ్య మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన కమిటీ సభ్యులు మంత్రి సత్య కుమార్ యాదవ్ ని ఎమ్మెల్సీ బీటీ నాయుడు ఆధ్వర్యంలో కలిసి చర్చించటం జరిగిందని ఈ విషయంపై మంత్రి స్పందిస్తూ మూడుసార్లు సీఎం తమతో ఆదోని జిల్లా గురించి చర్చించినట్లు తెలపడం అభినందనీయం అన్నారు. స్పష్టమైన హామీ ఇచ్చేవరకు పోరాటం ఆపమని చెప్పగా సంక్రాంతి పండుగ తర్వాత ముఖ్యమంత్రి తో మంత్రులందరు చర్చించి స్పష్టత ఇవ్వగలమని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా మంగళవారం రోజు కర్నూలు నగరంలో మంత్రి టీజీ భరత్ వినతిపత్రం ఇచ్చి జిల్లా కోసం మద్దతు కోరగా ఆయన అభివృద్ధి కోసం అడగండి కానీ జిల్లా ప్రస్తావన వద్దని కటువుగా చెప్పడంతో తాము కొంత వాదించి వెను తిరగడంతో మరలా మంత్రి పిలిపించి తాను ఆదోని జిల్లా గురించి ముఖ్యమంత్రి తో మాట్లాడతానని చెప్పారన్నారు. తర్వాత ఈ విషయంపై మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ కలిసి మద్దతు కోరడం జరిగింది అన్నారు. పంచలింగాలలో ఉన్నటువంటి ఎంపీ బస్తిపాటి నాగరాజు ఆదోని జిల్లా కోసం మద్ధతు కోరగా ఆదోని జిల్లా ఉద్యమనేది బర్నింగ్ ఇష్యూ అని, దీనిపై తన ఇంతకు ముందే ఆదోని ప్రాంత ప్రజల కష్టాలు, పేదరికం వెనుకబాటుతనం గురించి ప్రస్తావించి తను ముఖ్యమంత్రి ఆదోని జిల్లా ఇవ్వాలని





లేఖ ఇచ్చినట్లు తెలిపారు. తాము ఎప్పుడు పిలిచిన జిల్లాకు మద్దతుగా మాట్లాడటానికి వస్తానని ఆయన అనడం సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. ఇక ఆదోని జిల్లా పోరాటానికి సంపూర్ణ మద్ధతు తెలియజేసిన భారత కమ్యూనిస్టు పార్టీ కర్నూలు జిల్లా కార్యవర్గమునకు కృతజ్ఞతలు తెలియజేశారు. సీపీఐ మద్దతు ఉద్యమ బలాన్ని మరింత పెంచిందని అన్నారు. అశోకానంద రెడ్డి మాట్లాడుతూ ఆదోని జిల్లా ఏర్పాటు కోసం జనవరి 24 వ తేదీన ఆదోని, ఆలూరు, మంత్రాలయం, పత్తికొండ, ఎమ్మిగనూరు నియోజకవర్గాలలో అన్ని మండల కేంద్రాలు గ్రామాల్లో సంపూర్ణ బందు పాటించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా 18 వ తేదీన ఆదోని పట్టణంలో ఆదోని జిల్లా కోసం బైక్ ర్యాలీ ఉంటుందని ఇందులో యువత, వివిధ సంఘాల వారు భారీగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. నూర్ అహ్మద్ మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజలు మూడు నెలలపాటు బంద్ నిర్వహించారని కానీ ఆదోని జిల్లా కోసం మన పిల్లల భవిష్యత్తు కోసం ఒక్కరోజు బందును నిర్వహిస్తే వచ్చే నష్టం లేదని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఒక పద్ధతి ప్రకారం జేఏసీ ఆదోని జిల్లా కోసం పోరాడుతుందని ముందుగా కింది స్థాయిలో నాయకులు మంత్రులు జిల్లా మంత్రులతో చర్చలు జరుపుతూ, అదోని వెనకబాటుతనాన్ని వారికి వివరిస్తూ ఆదోని జిల్లా ఆవశ్యకత గురించి వారిని ఒప్పిస్తూ అంతిమంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు తో ఆమోద ముద్ర వేసుకుని ఆదోని జిల్లా సాధించుకోవడమే తమ విధానం అని దీనికోసం ప్రజలు సంయమనం పాటిస్తూ జేఏసి కి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. కోదండ మాట్లాడుతూ ఉద్యమాల ద్వారా ఖచ్చితంగా జిల్లా సాధించుకుంటామని పిలుపునిచ్చారు. పత్తికొండ నాయకులు బురుజుల నాగభూషణం మాట్లాడుతూ పత్తికొండలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా దీక్ష శిభిరం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిపిఐ వీరేష్, సుజ్ఞానమ్మ, కమతం వెంకటేష్, దస్తగిరి నాయుడు, కుంకునూరు వీరేష్,ప్రకాష్, అయ్యాళప్ప, కృష్ణమూర్తి గౌడ్,నరేంద్ర యాదవ్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు సుబ్బరాయునిలో ఘనంగా గ్రామోత్సవం



**-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి గ్రామోత్సవం గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈవో యం.రామక్రిష్ణ, ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో గురువారం ఉదయం శ్రీ స్వామివారికి అభిషేకం, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం గ్రామ పెద్దలు, ప్రజలు, ఆలయ అర్చకులు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను గ్రామ పురవీధుల గుండా బాజా భజంత్రీలు, డప్పు వాయిద్యములు, బాణా సంచారంతో గొప్ప ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, బీరం శివరామిరెడ్డి, ప్రధాన అర్చకులు వీరయ్య స్వామి, పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ రఫీ, గ్రామ పెద్దలు, ప్రజలు, ఆలయ సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామంగా అవార్డు అందుకున్న గ్రామం అమ్మిరెడ్డి నగర్







**రాజకీయాల వద్దు గ్రామం అభివృద్ధి కావాలి**

**దొర్నిపాడు జనవరి 16 పల్లె వెలుగు న్యూస్**

దొర్నిపాడు మండలంలోని అమ్మి రెడ్డి నగర్ గ్రామము ఆదర్శ గ్రామంగా అవార్డు అందుకుంది అయితే ప్రస్తుతంగ్రామంలో రాజకీయాలు చోటు చేసుకొనిఅభివృద్ధి కుంటూ పడడంతో గ్రామానికి చెందిన యువకులు రాజకీయాలు మాకు వద్దు,అభివృద్ధి కావాలంటూ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు చక్రవర్తి నాయుడు ఆధ్వర్యంలో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి నడుం బిగించారు కోస్తా వివిధ జిల్లాల నుండి వలస వచ్చి గ్రామం ఏర్పాటు చేసుకున్న తర్వాత త్రాగునీటి, నిత్యవసర పశువుల, కొరకు కుంటను ఏర్పాటు చేసుకున్నారు, కానీ కాలక్రమేన బోర్లు, వాటర్ ప్లాంట్లు ,వచ్చిన తర్వాత కుంట నీరు వాడకం తగ్గడంతో పూడికతోడినిండి కుంట నీరు చెడిపోయాయి, నీళ్లు మురికిగామారి దుర్వాసన వస్తు దోమలకు నిలయంగా కుంట మారింది, దీంతో విష జ్వరాల బారిన ప్రజలు పడుతుండడంతో ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూడకుండా డ్రైనేజీ పూడిక, శుభ్రం చేసే కార్యక్రమానికి యువత నడుం బిగించారు, దీనికి గ్రామ ప్రజల సహకారము తోడు కావడంతోకలసి చేసుకుంటున్నారు, టిడిపి నాయకుడు గ్రామ యువకులు మాట్లాడుతూ ఆదర్శ గ్రామంగా పేరు పొంది రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు కూడా మా గ్రామానికి వచ్చిందన్నారు, అలాంటి గ్రామం రాజకీయాలతో అభివృద్ధి కుంటూపడిందన్నారు, ప్రభుత్వం నిధులు మంజూరు చేసి డ్రైనేజీ సిసి రోడ్లు ,కాలువలు వంటి పనులు చేయించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పందుల సంచారంతో తీవ్ర ఇబ్బందులు







**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలో పందుల సంచారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలిపారు.నివాసం ఉండే ఇళ్ల చుట్టూ తిరుగుతుండంతో రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇళ్ల మధ్య ఉన్న మరికి నీటిలో పొర్లుతూ అనారోగ్యాలకు ఆవాస కేంద్రంగా మారుస్తున్నాయని, పిల్లలతో పాటు వృద్ధులు ఇంటి నుంచి బయటకు రావాలన్నా భయపడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అధికారులు స్పందించి వేంటనే చర్యలు చేపట్టాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

**-దోమలతో బెంబేలెత్తుతున్న ప్రజలు**

ప్రజలను చలి వణికిస్తుండగా.. దోమలు బెంబేలిస్తున్నాయి. దోమల దండయాత్రతో ప్రజలు అల్లాడిపోతున్నారు.మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో దోమల విజృంభణ పెరిగిపోయింది. పగలు, రాత్రి తేడా లేకుండా దోమలు స్వైర్య విహారం చేస్తూ, ప్రజలను కుడుతూ రోగలబారిన పడేలా చేస్తున్నాయి. ప్రజలు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా దోమ కాటు నుండి తప్పించుకో లేకపోతున్నారు. అధికారులు నిర్లక్ష్య ధోరణిని వీడి,దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. దోమ కాట్లతో కాళ్లు, చేతులు మండిపోతున్నాయిని వాపోతున్నారు. దోమల భయానికి సాయంత్రం 6 గంటలకే తలుపులు వేసేసుకుంటున్నారు.ప్రజలు వారి నివాసాల్లో దోమల నియంత్రణ మందులు ఎన్ని వాడుతున్నా, ఫలితాలు కనిపించడం లేదని గ్రామాల్లో ప్రజలు వాపోతున్నారు. దోమల నివారణపై దృష్టి సారించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దోమల నివారణకు ప్రతి ఇళ్లల్లో కాయిల్స్, లిక్విడ్ సీసాలు వినియోగిస్తున్న అయినా దోమల బెడద పోవడం లేదు. చీకటి పడితే చాలు ,ఏ వార్డుకి వెళ్ళినా దోమల మోత వినిపిస్తుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి, ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## రంకేసిన కోడెగిత్తలు

**బప్పరాజుపల్లి, పుల్లయ్యగారిపల్లెల్లో జల్లికట్టు**

**రామచంద్రాపురం, చంద్రగిరి పల్లె వెలుగు**



సంక్రాంతి సందర్భంగా కనుమ రోజున తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం బప్పరాజు పల్లి, పుల్లయ్యగారిపల్లెల్లో పశువుల పండుగ (జల్లికట్టు)ను నిర్వహించారు. పశువుల యజమానులు తమ కోడె గిత్తలు, పశు వుల కొమ్ములను నునుపుగా చేసి, కొమ్ములకు రంగులు పూసి, ప్రత్యేకంగా అలంకరిస్తారు. గోవులకు, కోడెగిత్తలకు పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలోనిపశువుల దొడ్డిలో ఉంచుతారు.

# బస్టాండ్‌లో బంగారు నగలు దొంగిలించిన మహారాష్ట్ర మహిళల అరెస్ట్

**-నిందితుల నుంచి 9 తులాల బంగారం రికవరీకి చర్యలు**

**-సీసీ కెమెరాల నిఘా, మఫ్టీ పోలీసుల చాకచక్యంతో చిక్కిన దొంగలు**

**-కర్నూలు నాలుగవ పట్టణ సీఐ విక్రమ సింహ వెల్లడి**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు ఏపీఎస్ఆర్‌టిసి బస్టాండ్‌లో ప్రయాణీకులే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్న మహారాష్ట్రకు చెందిన ఇద్దరు మహిళా దొంగలను నాలుగవ పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి గతంలో చోరీకి గురైన 9 తులాల బంగారు నగలను స్వాధీనం చేసుకునే ప్రక్రియలో భాగంగా నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు నాలుగవ పట్టణ సీఐ విక్రమ సింహ వివరాలను వెల్లడించారు.

**కేసు నేపథ్యం:**

గత ఏడాది నవంబర్ 30వ తేదీన కోయిలకుంట్ల ప్రాంతానికి చెందిన శారదా అనే మహిళ తన భర్తతో కలిసి హైదరాబాద్ నుండి కర్నూలుకు చేరుకున్నారు. కర్నూలు బస్టాండ్‌లో కోయిలకుంట్ల బస్సు ఎక్కుతున్న సమయంలో బురఖాలు ధరించిన ఇద్దరు మహిళలు ప్రయాణీకుల్లా నటిస్తూ ఆమెను సమీపించారు. ఒక మహిళ ఫుట్ బోర్డుపై నిలబడి ఇతర ప్రయాణీకులు ఎక్కకుండా అడ్డుకోగా, మరో మహిళ చాకచక్యంగా శారదా బ్యాగులోని వాలెట్‌ను దొంగిలించింది. అందులో సుమారు 9 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

**నిఘా పెంచిన పోలీసులు:**

ఈ కేసు ఛేదించేందుకు ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తమిళనాడు, కర్ణాటక, విజయవాడ, విశాఖపట్నం ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభించలేదు. అయితే, సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా బస్టాండ్‌లో దొంగతనాలను అరికట్టేందుకు నాలుగవ పట్టణ పోలీస్ సిబ్బంది సుబ్బారాయుడు, ఈశ్వర్, మురళీధర్, జీనస్‌లను సీఐ మఫ్టీలో ఉంచారు.

**నిందితుల వివరాలు:**

మొన్నటి రోజున బస్టాండ్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు మహిళలను మహిళా పోలీసుల సహాయంతో అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. నిందితులు మహారాష్ట్రలోని అకోలా జిల్లాకు చెందిన రోజీ సుల్తానా (45), షేక్ రఫీకా (65) గా గుర్తించారు. వీరు పాత నేరస్తులని, గతంలో ఔరంగాబాద్‌లో కూడా వీరిపై బ్యాగ్ లిఫ్టింగ్ కేసులు ఉన్నట్లు విచారణలో తేలింది.

**రికవరీ దిశగా..**

నవంబర్ 30న దొంగిలించిన 9 తులాల బంగారు నగలను హైదరాబాద్‌లోని చార్మినార్ ప్రాంతంలో ఒక వ్యక్తికి విక్రయించినట్లు నిందితులు అంగీకరించారు. ఆ సొత్తును రికవరీ చేసేందుకు ఒక ఎస్సై నేతృత్వంలోని బృందాన్ని హైదరాబాద్‌కు పంపినట్లు సీఐ తెలిపారు. నిందితులను మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు వారిని కర్నూలు సబ్ జైలుకు రిమాండ్ నిమిత్తం తరలించారు.

# సంప్రదాయాలకు సంక్రాంతి రంగవల్లులు



మహానంది, పల్లె వెలుగు

సంస్కృతి, సంప్రదాయాలకు సంక్రాంతి రంగవల్లులు ప్రతీక అని మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని చెన్నకేశవ స్వామి దేవాలయం వద్ద ఈవో స్వర్ణముఖి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై ఎన్.రామ్మోహన్ రెడ్డి హాజరై పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. ముగ్గుల్లో దేవతా శక్తులు ఉంటాయని మన పూర్వీకుల నమ్మకం అన్నారు. సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకునేందుకు మహిళల ప్రత్యేక పాత్ర ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు కుంచెపు లక్ష్మీనరసమ్మ, సర్పంచ్ వరలక్ష్మి, దేవస్థానం చైర్మన్ పాండు రంగ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు సుబ్బారెడ్డి మృతికి నివాళి



**-సుబ్బారెడ్డి మృతి నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘానికి తీరని లోటు-డాక్టర్ రవి కృష్ణ.**

**రెండున్నర దశాబ్దాలుగా దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేసిన సుబ్బారెడ్డి.**





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు, గతంలో డివిజన్ దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా సుదీర్ఘకాలం దివ్యాంగుల సంక్షేమానికి కృషిచేసిన కె.వి.సుబ్బారెడ్డి గురువారం స్వగ్రామం కొత్తపల్లిలో అస్వస్థతతో మృతి చెందడం జరిగింది. శుక్రవారం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు రమణయ్య, ప్రధాన కార్యదర్శి రామలింగం తదితరులు సుబ్బారెడ్డి గృహానికి వెళ్లి నివాళులర్పించారు. మధ్యాహ్నం నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన సంతాప సభలో డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య మాట్లాడుతూ సుబ్బారెడ్డి తన వైకల్యాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి దివ్యాంగులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. 70% పైగా వైకల్యం ఉన్నప్పటికీ స్వంతంగా ఇంటి దగ్గర కిరాణా దుకాణం నడిపి కుటుంబ పోషణ భారాన్ని తన భుజస్కందాలపై మోసిన ధైర్యశాలి అని కొనియాడారు. అనేక సంవత్సరాలు భవాని మాల ధరించి కనకదుర్గమ్మ ఆలయాన్ని పట్టుదలతో ,ఆత్మవిశ్వాసంతో వెళ్లి దర్శించేవాడని గుర్తు చేశారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకుడిగా సంఘం అభివృద్ధికి, దివ్యాంగుల సంక్షేమానికి రెండున్నర దశాబ్దాలుగా సుబ్బారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన మృతి దివ్యాంగుల సంక్షేమ సంఘానికి తీరని లోటుగా మిగిలి పోతుందనీ, సుబ్బారెడ్డి మృతి తీవ్ర ఆవేదన కలిగిస్తున్నదన్నారు. సుబ్బారెడ్డి మృతికి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ సంతాప సభలో డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య లతో పాటు సంఘం ప్రతినిధులు రామలింగం, వెంకటరావు, హనీఫ్ ఖాన్, షాహినూర్, మధు, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, సభ్యులు తోట శ్రీనివాస్, వాసు,రామయ్య,ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు విజయభాస్కర రెడ్డి, కళారాధన సభ్యులు శివరామిరెడ్డి, రామస్వామి, బాలచంద్రుడు, సూర్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అవధూత రామిరెడ్డి తాత ఆరాధన మహోత్సవంలో పాల్గొన్న కాటసాని దంపతులు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కల్లూరు అర్బన్ 32వ వార్డులో వెలసిన శ్రీశ్రీశ్రీ అవధూత రామిరెడ్డి తాత గారి మందిరంలో శుక్రవారం 33వ ఆరాధన మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకల్లో వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి కాటసాని ఉమామహేశ్వరమ్మ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ వారు కాటసాని దంపతులకు ఘన స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. భారీగా తరలివచ్చిన భక్తులు: రామిరెడ్డి తాత గారి ఆరాధన మహోత్సవం పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక అలంకరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ 33వ వార్డు కార్పొరేటర్ మైతాపు నరసింహులు, వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులు రైతు సంఘం రంగప్ప, భాస్కర్, సుధాకర్ రెడ్డి, లోకరాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు. అలాగే టెంపుల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, వీరేంద్ర కుమార్ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# ప్రభుత్వ పథకాల పేరుతో వచ్చే 'లింక్'లను నమ్మి మోసపోవద్దు

**-సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**-అత్యాశ, అశ్రద్ధే మోసాలకు ప్రధాన కారణం**

**-ఓటీపీలు, వ్యక్తిగత వివరాలు ఎవరికీ చెప్పవద్దు**

**-డిఐజి, జిల్లా ఇన్-చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ వెల్లడి**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ప్రభుత్వ పథకాల పేరుతో సోషల్ మీడియాలో వచ్చే నకిలీ లింకులను క్లిక్ చేసి సైబర్ నేరగాళ్ల బారిన పడవద్దని కర్నూలు రేంజ్ డిఐజి మరియు జిల్లా ఇన్-చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ప్రజలను హెచ్చరించారు. శుక్రవారం ఆయన జిల్లా పోలీసు కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ, అత్యాశ మరియు అశ్రద్ధ వల్ల ప్రజలు సైబర్ దొంగల చేతిలో చిక్కుకుని ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. **నకిలీ పథకాలతో వల:** పీఎం కిసాన్, ముద్ర లోన్స్, సూర్యఘర్, అమ్మఒడి వంటి ప్రజాదరణ పొందిన పథకాలను సైబర్ నేరగాళ్లు ఆయుధంగా వాడుకుంటున్నారని ఎస్పీ తెలిపారు. "ఇది ప్రభుత్వం ప్రారంభించిన కొత్త పథకం, ఇప్పుడే దరఖాస్తు చేసుకుంటే లక్షల్లో రాయితీ వస్తుంది" అంటూ ఆకర్షణీయమైన సందేశాలతో మొబైల్ ఫోన్లకు లింకులు పంపుతున్నారని వివరించారు. ఈ లింకులను క్లిక్ చేసిన వెంటనే సెల్‌ఫోన్ నేరగాళ్ల ఆధీనంలోకి వెళ్లే ప్రమాదం ఉందని, లేదా దరఖాస్తు పేరుతో వ్యక్తిగత వివరాలు సేకరించి ఖాతాలను కొల్లగొడుతున్నారని హెచ్చరించారు. **అధికారిక వెబ్‌సైట్లనే వాడండి:** ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ఏ సమాచారానికైనా లేదా . వంటి అధికారిక డొమైన్‌లతో ముగిసే వెబ్‌సైట్లను మాత్రమే సంప్రదించాలని ఆయన సూచించారు. అపరిచిత వ్యక్తులు చేసే కాల్స్ లేదా వాట్సాప్ సందేశాలను నమ్మి బ్యాంక్ ఓటీపీలు , పాస్‌వర్డ్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ చెప్పకూడదని స్పష్టం చేశారు. **పోలీసుల సూచనలు:** అపరిచిత వ్యక్తులు పంపే లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దు. వ్యక్తిగత మరియు బ్యాంకు ఖాతా వివరాలను గోప్యంగా ఉంచాలి. సైబర్ మోసానికి గురైనట్లు గుర్తిస్తే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేయాలి. అలాగే ఞఞఞ.ఎఎవవతీఎతీఅఎవ.ప్రశీజ.అఅ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలి. కుటుంబ సభ్యులు, స్నేహితులకు ఈ మోసాల గురించి వివరించి వారిలో అవగాహన కల్పించాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ కోరారు.

# గిరిజనులపై 'సోలార్' పిడుగు

**సోలార్ కంపెనీకి ఆదివాసీల సాగు భూములు**

**వెన్నెలవలసలో ప్యానల్స్ ఏర్పాటుకు సన్నాహాలు**

శ్రీకాకుళం ప్రతినిధి పల్లె వెలుగు :



శ్రీకాకుళం జిల్లా సరుబుజ్జిలి మండలం వెన్నలావలస గ్రామంలో ప్రతిపాదిత థర్మల్ పవర్ ప్లాంట్ సర్వేతో గిరిజనులపై పిడుగు పడినట్లయింది. దీనికి వ్యతిరేకంగా గిరిజనుల ఆందోళనలు ఉధృతంగా కొనసాగుతున్నాయి. తరతరాలుగా అడవులు, వ్యవసాయం, వాగులపై ఆధారపడి జీవిస్తున్న గిరిజనులు ఈ ప్రాజెక్ట్ వల్ల తమ జీవనాధారం కోల్పోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరుబుజ్జిలి ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్‌పై ప్రభుత్వం ఇటీవల కాలంలో పలురకాల సర్వేలు నిర్వహించింది. వెన్నెలవలసలోని నవోదయ స్కూల్‌లో ఒకసారి, రహదారుల వెడల్పు పేరుతో మరోసారి నిర్వహించిన సర్వేలు అడవి బిడ్డలను బెంబేలెత్తిస్తున్నాయి.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
శనివారం 17-01-2026

# మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం: బాలాజీ నగర్‌లో మిన్నంటిన సంబరాలు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

మహారాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (దీజీూ) కూటమి చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేయడంపై తెలుగు రాష్ట్రాల్లోనూ బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ విజయాన్ని పురస్కరించుకుని బాలాజీ నగర్‌లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి గీత మాధురి గారి ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మోదీ నాయకత్వానికి ప్రజల నీరాజనం:

ఈ సందర్భంగా గీత మాధురి మాట్లాడుతూ.. మహారాష్ట్ర ప్రజలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి అభివృద్ధి పథకాలకు, సమర్థవంతమైన పాలనకు మరోసారి పట్టం కట్టారని కొనియాడారు. ఈ విజయం కార్యకర్తల కృషికి, పార్టీ సిద్ధాంతాలకు దక్కిన గౌరవమని ఆమె పేర్కొన్నారు. జైశ్రీరామ్ నినాదాలతో హోరెత్తిన బాలాజీ నగర్: కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు. "భారత్ మాతాకీ జై", "జైశ్రీరామ్", "జై బీజేపీ" నినాదాలతో బాలాజీ నగర్ పరిసరాలు హోరెత్తాయి. ఈ కార్యక్రమంలో జిల్లా మరియు మండల స్థాయి బీజేపీ నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు మరియు పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నంద్యాలలో 18 వ తేదీ భారీ రక్తదాన శిబిరం

**పోస్టర్‌ను విడుదల చేసిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 30 వ వర్ధంతిని పురస్కరించుకొని, ఆయనకు నివాళిగా ఈనెల 18వ తేదీన (ఆదివారం) ఉదయం 9 గంటల నుండి నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. శుక్రవారం నాడు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ "లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్" ద్వారా సేకరించిన రక్తం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని పేర్కొన్నారు. సామాజిక దృక్పథంతో నిర్వహిస్తున్న ఈ రక్తదాన శిబిరంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, యువత మరియు స్వచ్ఛందంగా ముందుకు వచ్చే దాతలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రాణాపాయంలో ఉన్నవారికి రక్తదానం చేయడం ద్వారా ఎన్టీఆర్ గారికి నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నిర్వాహకులు బ్లడ్ సద్దాం , మాజీ కౌన్సిలర్ దేవరపాటి రవికుమార్, ఎన్ఎండి షాకీర్, భాస్కర్, బాబుల్లా, రైతునగరం గోపి మరియు పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# అల్ మేవ ఏపీ నంద్యాల జిల్లా 2026 క్యాలెండర్ ఘన ఆవిష్కరణ

**మైనారిటీ వ్యవహారాలు & న్యాయ శాఖ మంత్రి ఎన్ ఎం డి . ఫారూక్ శుభహస్తాల మీదుగా ఆవిష్కరణ.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో

ఆల్మేవ ఏపీ, నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్ ను ఈ రోజు నంద్యాలలోని గౌరవ మైనారిటీ వ్యవహారాలు & న్యాయ శాఖ మంత్రి ఎన్ . ఫారూక్ శుభహస్తాల మీదుగా మంత్రిగారి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రి మాట్లాడుతూ, ఆల్మేవ ఏపీ సంఘం మైనారిటీ వర్గాల ఐక్యత, విద్యా-సామాజిక అభ్యున్నతికి కీలక పాత్ర పోషిస్తుందని ప్రశంసించారు. సంఘ కార్యక్రమాలు ప్రజలకు మరింత ఉపయోగపడేలా కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆల్మేవ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ పాషా, నంద్యాల జిల్లా అధ్యక్షులు సయ్యద్ మొహమ్మద్ ఫరూఖ్, కార్యదర్శి షేక్ మొహమ్మద్ గౌస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సయ్యద్ నబీరసూల్ , మొహమ్మద్ రఫీ, స్టీఫెన్ ఎమ్మెస్, సయ్యద్ అమిరుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలీం,జి. మహమ్మద్ ఖాసీం, నౌమాన్ భాష, జకీర్ హుస్సేన్,సయ్యద్ అబ్దుల్ మునీర్, మొహమ్మద్ ఇక్బాల్, గియాసుద్దీన్, అలి షేర్ బాషా, పాల్గొన్నారు.

# మహానంది క్షేత్రంలో పారువేట వేడుకలు









మహానంది, పల్లె వెలుగు

మహానంది పుణ్యక్షేత్రంలో పారు వేట వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కనుమ పర్వదిన రోజున స్వామివార్లకు తిరుమంజన సేవ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంకాలం సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వార్లను కొలువు తీర్చి ఉత్సవంగా తీసుకొచ్చారు. పర్యావరణ కేంద్రం ముందు కొలువు తీర్చి విశేష పూజలను ఆలయ ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డిచే వేద పండితులు వేదమంత్రాలతో నిర్వహించారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ఆర్య వైశ్య సంఘం నాయకులు భవనాసి రమణయ్య,మంజుల దంపతులు, జంప్ రెడ్డి లు బహుమతులను అందజేశారు. పారువేట ఉత్సవంలో భాగంగా పరుగు పందాలు నిర్వహించగా, చల్లా తేజ అనే యువకుడు గెలుపొందాడు. గోశాల వద్ద గోవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, నీలకంఠ రాజు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మం: మానవత్వాన్ని మనిషిగా మార్చే మార్గం







పల్లె వెలుగు

"ధర్మో రక్షతి రక్షితః" ధర్మాన్ని మనం రక్షిస్తే, ఆ ధర్మమే మనల్ని రక్షిస్తుంది. ఇది సనాతన హైందవ ధర్మం యొక్క మూల సూత్రం. 'సనాతన' అంటే ఆది, అంతం లేనిదని అర్థం. కాలానికి అతీతంగా, విశ్వజనీనమైన విలువలతో వర్ధిల్లేదే మన ధర్మం. సృష్టిలో ఏకత్వం హిందూ ధర్మం కేవలం మనుషుల గురించి మాత్రమే ఆలోచించదు. "వసుధైక కుటుంబకం" అనే నినాదంతో యావత్ ప్రపంచాన్ని ఒకే కుటుంబంగా భావిస్తుంది. చెట్టును పూజించడం, నదిని మాతృమూర్తిగా గౌరవించడం, మూగ జీవాల్లోనూ దైవత్వాన్ని చూడటం మన సంస్కృతిలోని ప్రత్యేకత. ప్రకృతితో మమేకమై జీవించడమే పరమార్థమని ఇది బోధిస్తుంది. విజ్ఞానం - సంప్రదాయం మన పూర్వీకులు అందించిన వేదాలు, ఉపనిషత్తులు కేవలం ఆధ్యాత్మిక గ్రంథాలు మాత్రమే కావు, అవి అపారమైన శాస్త్రీయ విజ్ఞాన భాండాగారాలు. యోగా: శారీరక, మానసిక దృఢత్వానికి మార్గం. ఆయుర్వేదం: ప్రకృతి సిద్ధమైన సంపూర్ణ ఆరోగ్యం. ధ్యానం: ఆత్మజ్ఞానాన్ని పొందే అద్భుత ప్రక్రియ. కర్మ సిద్ధాంతం మనం చేసే ప్రతి పనికి ఒక ప్రతిఫలం ఉంటుందని, మంచి పనులు చేయడం ద్వారా ఉన్నతమైన స్థితిని పొందవచ్చని సనాతన ధర్మం వివరిస్తుంది. వ్యక్తిగత బాధ్యతలను (ధర్మం) సక్రమంగా నిర్వహించడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని ఇది నమ్ముతుంది. ముగింపు సనాతన ధర్మం ఎప్పుడూ ద్వేషాన్ని బోధించదు. "సర్వేజనా సుఖినోభవంతు" అని అందరి క్షేమాన్ని కోరుకుంటుంది. నేటి యాంత్రిక జీవనంలో మానసిక ప్రశాంతతకు, నైతిక విలువలతో కూడిన జీవనానికి మన సంప్రదాయాలే దిక్సూచి. హైందవ ధర్మాన్ని ఆచరించడం అంటే మన మూలాలను గౌరవించడం మరియు రేపటి తరానికి గొప్ప వారసత్వాన్ని అందించడం.

నాగేంద్ర కర్నూలు బ్యూరో
పల్లె వెలుగు
9490974408

# శ్రీశైలంలో వైభవంగా సంక్రాంతి బ్రహ్మోత్సవాలు





పల్లె వెలుగు శ్రీశైలం....

శ్రీశైలంలో వైభవంగా మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకుని పంచాహ్నిక దీక్షతో ఏడు రోజులపాటు నిర్వహింపబడే సంక్రాంతి బ్రహ్మోత్సవాలు అయిదవ రోజైన ఈ రోజు శ్రీ స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. ఉత్సవాలలో భాగంగానే యాగశాల యందు శ్రీచండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోకకల్యాణంకోసం జపాలు, పారాయణలు చేయడం జరిగింది. తరువాత మండపారాధనలు, పంచావరణార్చనలు, రుద్రహోమం కార్యక్రమాలను ఆగమశాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. అదే విధంగా ఈ సాయంకాలం ప్రదోషకాలపూజలను, హోమాలను జరిపించిన తరువాత జపానుష్టానాలు జరిపించబడతాయి. రావణ వాహన సేవ ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా ఈ రోజు సాయంకాలం శ్రీ స్వామిఅమ్మవార్లకు రావణ వాహనసేవ జరిపించబడుతుంది. ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకారమండపంలో రావణవాహనంపై వేంచేపు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడతాయి. తరువాత పురవీధులలో గ్రామోత్సవం జరిపించబడుతుంది. గ్రామోత్సవములో జానపద కళారూపాల ప్రదర్శన, కోలాటం తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి. నేటి కార్యక్రమాలు.. మకరసంక్రాంతి సందర్భంగా శ్రీ స్వామిఅమ్మవార్లకు ప్రాత:కాల పూజల అనంతరం ఉదయం గం. 8.45 ల నుండి శ్రీస్వామివారి యాగశాలలో పూర్ణాహుతి అవబృదం, కలశోద్వాసన, వసంతోత్సవం, మహదాశీర్వచనం, తీర్థప్రసాద వితరణ, విశేషార్చనలు జరుగుతాయి. సాయంత్రం గం. 6.00ల నుండి సదస్యమ్, నాగవల్లి, రాత్రి గం. 7.30లకు ధ్వజావరోహణ కార్యక్రమాలు నిర్వహించబడుతాయి.

శనివారం 17-01-2026
పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1


# శ్రీశైలం లో కనుమ సందర్భంగా గోపూజా మహోత్సవం

పల్లె వెలుగు శ్రీశైలం...

శ్రీశైలంలో కనుమ పర్వదినాన్ని పురస్కరించుకుని దేవస్థానం ఈ రోజు గోపూజ మహోత్సవాన్ని నిర్వహించింది. ఆలయ ప్రాంగణములోని శ్రీ గోకులంలోనూ మరియు దేవస్థానం గో సంరక్షణశాలలోనూ ఈప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ప్రతీనిత్యం ఆలయంలో ప్రాత:కాల సమయంలో నిత్యసేవగా గోపూజ నిర్వహించబడుతున్నప్పటికీ, కనుమ పండుగ సందర్భంగా ఈ రోజు నిత్య గోసేవతో పాటు విశేషంగా గోపూజ జరిపించబడింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు,ధర్మకర్తల మండలి సభ్యులు దేవకి వెంకటేశ్వర్లు, ప్రత్యేక ఆహ్వానితులు కె. సుధాకరరెడ్డి శ్రీ ఎ. శ్రీనివాసులు, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు. ఈ విశేష కార్యక్రమములో ముందుగా ఆలయములోని శ్రీగోకులం వద్ద లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు, వేదపండితులు పూజాసంకల్పాన్ని పఠించారు. ఆ తరువాత పూజాదికాలు నిర్విఘ్నంగా జరిగేందుకుగాను ముందుగా మహాగణపతి పూజ





జరిపించబడింది. అనంతరం శ్రీసూక్తంతోనూ,గోఅష్టోత్తరమంత్రంతోనూ, గోవులకు షోడశ ఉపచారాలతో పూజాదికాలు జరిపించబడ్డాయి. గోవులకు మరియు గోవత్సాలకు (ఆవుదూడలకు) నూతన వస్త్రాలు సమర్పించడం జరిగింది. చివరగా గోవులకు నివేదన, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించబడ్డాయి. ఆ తరువాత దేవస్థానం గో సంరక్షణశాలలోని శ్రీకృష్ణుని విగ్రహానికి పూజాదికాలను జరిపించడం జరిగింది. తరువాత వృషభాలకు, గోవులకు సంప్రదాయ బద్ధంగా పూజాదికాలు జరిపి నూతన వస్త్రాలను సమర్పించారు. అదేవిధంగా ఈ విశేష కార్యక్రమములో వృషభాలకు కూడా సంప్రదాయబద్ధంగా పూజాదికాలతో గ్రాసం అందజేయబడింది. కాగా మన వేదసంస్కృతిలో గోవుకు ఎంతో విశేషస్థానం ఉంది. మన వేదాలు ఉపనిషత్తులు, శాస్త్రాలు, పురాణాలు మొదలైనవన్నీ కూడా గోపూజ ఫలితాన్ని విశేషంగా పేర్కొన్నాయి. గోవు సకల దేవతలకు ఆవాస స్థానం కావడం చేత గోవును పూజించడం వలన దేవతలందరినీ పూజించిన ఫలితం లభిస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా గోపూజను ఆచరించడం వలన లోకం సుభిక్షంగా ఉంటుందని, శాస్త్రాలు పేర్కొంటున్నాయి.

# మహిళలని కళాకారులుగా తీర్చిదిద్దడం హర్షనీయం:ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

కేసముద్రం, జనవరి 16(పల్లె వెలుగు):

కేసముద్రం పట్టణంలో మహిళలకు గత 37 సంవత్సరాలుగా ముగ్గుల పోటీ నిర్వహిస్తూ మహిళలను కళాకారులుగా తీర్చిదిద్దడం హర్షనీయమని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నటరాజ్ కళానికేతన్ కేసముద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జీవితంలో ఎన్ని వడిదోడుకులు ఎదురైనా నీతి నిజాయితీలను వదిలిపెట్టకుండా జీవిస్తున్నానన్నారు. అలాగే మీరు కూడా సమస్యలకు భయపడకుండా కష్టాన్ని నమ్ముకుని జీవించాలన్నారు. కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వరరావు మాట్లాడుతూ మహిళలలోని సృజనాత్మకతను వెలికి తీయడానికి ముగ్గుల పోటీలు దోహదపడతాయన్నారు. మహబూబాబాద్ జిల్లా వినియోగదారుల హక్కుల పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు మాట్లాడుతూ మనం మార్కెట్లో వస్తువు కొనేటప్పుడు మోసపోకూడదన్నారు. ప్రతి డబ్బాపై ఉండే ఎమ్మార్పీ, తదితర అంశాలు





పరిశీలించాలన్నారు. అనంతరం ముఖ్య అతిధులు గుమ్మడి నరసయ్య, డాక్టర్ అల్లం రమ నాగేశ్వరరావు, మైస శ్రీనివాసులు చేతుల మీదుగా ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నటరాజ కళానికేతన్ అధ్యక్షులు చీకటి వెంకట్రామనరసయ్య, ఉపాధ్యక్షులు నాగనబోయిన వెంకటేశ్వర్లు, కోశాధికారి కుర్న హరినాథ్, వేల్పుల రేవంత్, రేణిగుంట సుధాకర్, శీలం సత్యనారాయణ, జక్కుల కృష్ణమూర్తి, గొల్లపల్లి రాజేష్, మహమ్మద్ రఫీ, కందుకూరి రవీంద్రచారి తదితరులు పాల్గొనగా సమన్వయకర్తగా నల్ల కిరణ్ కుమార్ వ్యవహరించారు. ముగ్గుల పోటీ బహుమతి విజేతలు పెద్ద బజార్: ప్రథమ బహుమతి నాగనబోయిన సృష్టి యాదవ్, ద్వితీయ బహుమతి కస్తూరి శివాని, తృతీయ బహుమతి భూక్య అనూష. మార్కెట్ బజార్: ప్రథమ బహుమతి శివరాత్రి శ్రీలక్ష్మి, ద్వితీయ బహుమతి రామగిరి భాగ్యలక్ష్మి, తృతీయ బహుమతి అర్వపల్లి జయశ్రీ. కిష్టాపురం: ప్రథమ బహుమతి మామిడి శెట్టి సౌజన్య, ద్వితీయ బహుమతి వేల్పుల తేజశ్రీ, తృతీయ బహుమతి ఆగే రమ్య. లక్ష్మీ నగర్: ప్రథమ బహుమతి పిడుగు అఖిల, ద్వితీయ బహుమతి సింగంశెట్టి ప్రియాంక, తృతీయ బహుమతి రేణిగుంట్ల హరిణి గెలుపొందగా అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

# మినీ మేడారం జాతర కమిటీ నియామకం

**-అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఆలూరి గంగాధర్ రావు, చదువు అన్నారెడ్డి**

మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి జనవరి 16

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ముల్కలపల్లి-మొగుళ్ళపల్లి గ్రామాల మధ్యన అంగరంగ వైభవంగా జరగబోయే జాతర కమిటీ నియామకం మొగుళ్ళపల్లి సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్, ముల్కలపల్లి గ్రామ సర్పంచ్ నాంపల్లి శ్రీవాణి-రమేష్ ల నేతృత్వంలో జరిగింది. గత కొన్నేళ్లుగా ఏలాంటి రాజకీయ జోక్యం లేకుండా ఇరు గ్రామాల జాతర కమిటీ సభ్యులు సమన్వయంతో జాతర ఉత్సవాలను నిర్వహించేవారు. కానీ గత రెండేళ్ల క్రితం జరిగిన మినీ మేడారం జాతర ఉత్సవాల్లో రాజకీయ జోక్యం అధికమవడంతో..జాతర ఉత్సవాలు సక్రమంగా నిర్వహించలేదని ప్రజలు, భక్తులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీంతో భూపాలపల్లి శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు జోక్యం చేసుకొని పాత పద్ధతిలోనే కమిటీ నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో..జాతర కమిటీ నియామకం ఏర్పాటు అయింది. జాతర కమిటీ అధ్యక్షుడిగా ఆలూరి గంగాధర్ రావు, ప్రధాన కార్యదర్శిగా చదువు అన్నారెడ్డి, ఉపాధ్యక్షులుగా బుర్ర





సదయ్య, బండారి భద్రయ్య, దండ బోయిన రాజీరు, దేవునూరి బొంద్యాలు, చదువు దశరథ రెడ్డి, మల్సాని నర్సింగారావు, సహాయ కార్యదర్శులుగా పాశం తిరుపతి, బండారి రామస్వామి, అన్న సదయ్య, కొడారి ఓదెలు, వేముల మహేందర్ గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా ఓనపాకల బాబు, బండారి రాజయ్య, నల్లభీమ్ మల్లయ్య, గుండేటి గౌరయ్య, ఆషాడపు సదయ్య, జాంగే చందర్ రావు, కోశాధికారులుగా నీల రాజు కురుమ, కట్కూరి శ్రీధర్, ఎన్నిండ్ల రవి, బండారి శ్రీనివాస్, వెన్నెం శ్రీనివాస్, బోళ్ల సాంబమూర్తి, కార్యవర్గ సభ్యులుగా గాజుల దామోదర్, బండారి రమేష్, పడిదల నర్సింగారావు, ఓనపాకల మొగిలి, కొడారి రవీందర్, బండారి బిక్షపతి, బుర్ర మొండయ్య, శనిగరపు లింగయ్య, భాషిక కుమారస్వామి, పసునూటి సారపాపయ్య, చింతకింది నగేష్, శనగరపు రాజులను ఎన్నుకున్నట్లు జాతర ఉత్సవ కమిటీ ప్రకటించింది.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం: రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాలలో ఘనంగా “ప్రజా దర్బార్“.
అర్జీలను స్వయంగా స్వీకరించి, అధికారులకు ఆదేశాలు జారీ చేసిన మంత్రి ఫరూక్.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని త్వరితగతిన పరిష్కరించడమే ధ్యేయంగా రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు నిర్వహించిన “ప్రజా దర్బార్“ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి ఫరూక్ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, వారి వద్ద నుండి స్వయంగా అర్జీలను స్వీకరించారు. సమస్యల తీవ్రతను బట్టి అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి, జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ “ప్రజల చెంతకే పాలనను తీసుకురావాలన్నది మన ప్రభుత్వ సంకల్పం అని. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదన్నారు. అర్జీదారులకు సత్వర న్యాయం జరిగేలా చూడటమే మా ప్రాధాన్యత అన్నారు. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం మరియు తెలుగుదేశం పార్టీ పక్షాన నిరంతరం అందుబాటులో ఉంటాం“ అని హామీ ఇచ్చారు.

# క్వింటా బియ్యం అందజేసిన హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్




కేసముద్రం, జనవరి 16(పల్లె వెలుగు):

మండలంలోని ఇంటికన్నె గ్రామానికి చెందిన సుధగోని సోమక్క మరణించగా శుక్రవారం వారి కుటుంబాన్ని కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఇంటికన్నె హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఎలాంటి కార్యక్రమాలు అయినా ముందుండి సొంత కుటుంబం వలె ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య మశీగ్ర్య, ఉప సర్పంచ్ గణపారపు రమేష్, ఫౌండేషన్ అధ్యక్షుడు నలమస సందీప్, సహాయక కార్యదర్శి గంధసిరి మల్లేష్, కోతి సాయిరాం, కదిర త్రివేణ్ కుమార్, బొల్ల రమేష్, చిర్ర సాయి తదితరులు పాల్గొన్నారు.

# ‘స్పిరిట్’ను ఆదరిస్తాం

పల్లె వెలుగు



‘గ్రామీణ ప్రాంతానికి చెందిన సాధారణ రైతు కుటుంబానికి చెందిన చెన్నెబోయిన వెంకటనర్సమ్మ, వెంకటేశ్వర్లు దంపతులు ఎంతో ధైర్య సాహసాలు చేసి ‘స్పిరిట్ (ఈజ్ నాట్ వన్) సినిమాను తెరకెక్కించటం ఎంతో సాహసోపేతం. చదువులేదు. సినిమా రంగంపైనా ఎలాంటి పరిజ్ఞానం లేదు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
శనివారం 17-01-2026

## కేసముద్రం మున్సిపాలిటీలో బిజెపి విజయం దిశగా పనిచేయాలి

బిజెపి యువ నేత వెలిశాల సవీన్.




కేసముద్రం, జనవరి 16(పల్లె వెలుగు):
రానున్న కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని బిజెపి యువనేత వెలిశాల సవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశం కోసం, ధర్మం కోసం ఎల్లప్పుడు శ్రమించే బిజెపి పార్టీని మున్సిపాలిటీ ప్రజలు ఆదరించాలని ప్రజలను కోరుతూ, రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపు లక్ష్యంగా పనిచేయాలని బిజెపి కార్యకర్తలకు సూచించారు. పార్టీ అవకాశం ఇస్తే పార్టీ కోసం, ధర్మం కోసం, అభివృద్ధి కోసం ఏ స్థానంలో టికెట్ కేటాయించిన నిలబడి గెలవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## జీబుజాతను జయప్రదం చేయాలి:రైతు సంఘం నాయకులు మార్తినేని పాపారావు



కేసముద్రం, జనవరి 16(పల్లె వెలుగు):
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని మహాత్మా జ్యోతిబా పూలే కూడలిలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో జీవో కాపీలను దగ్ధం చేశారు. అనంతరం రైతు సంఘం జిల్లా నాయకులు మార్తినేని పాపారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు, రైతులకు, ప్రజలకు నష్టం చేకూర్చే విధంగా వ్యవహరిస్తూ కార్పొరేట్లకు, పెట్టుబడి దారులకు అనుకూలంగా జీవోలను తెచ్చిందని, కార్మికులకు నష్టం చేకూర్చే లేబర్ కోడులను రద్దు చేయాలని, 8 గంటల పని దినాలను 12 గంటలకు పెంచి కార్మికుల శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని, 12 గంటల పని దినాన్ని రద్దుచేసి 8 గంటల పని దినాన్ని కొనసాగించాలని, రైతులకు నష్టం చేకూర్చే నూతన విద్యుత్ చట్టాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, ఉపాధి హామీ చట్టంలో తెచ్చిన చట్టాల వల్ల రాష్ట్రాలకు నష్టం చేకూర్చే జిరాంజీ స్కీమ్ ను రద్దుచేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా లేబర్ కోడులకు వ్యతిరేకంగా సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో నేడు కేసముద్రం మండల కేంద్రంలో జరిగే జీబుజాతను జయప్రదం చేయాలని మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు, సోమారపు ఎల్లయ్య, మాలి జంపయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## శుభ్రతే దేవత్వం పరిశుభ్ర జీవనం ప్రతి ఒక్కరి బాధ్యత

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో, జనవరి 16( పల్లె వెలుగు )
శుభ్రతే దేవత్వమని పరిశుభ్ర జీవనం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర పేర్కొన్నారు.శుభ్రమైన చేతులు, శుభ్రమైన మనసు కలసి నడిచినప్పుడే ఆరోగ్యవంతమైన, ఆనందమయ సమాజం నిర్మితమవుతుందని తెలిపారు. ముఖ్యంగా మేడారం జాతర వంటి మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పరిశుభ్ర వాతావరణం భక్తుల విశ్వాసాన్ని, ఆధ్యాత్మిక ఆనందాన్ని మరింత పెంపొందిస్తుందని ఆయన అన్నారు.చుట్టూ ఉన్న మురికి, ధూళిని తొలగిస్తూ ప్రతిరోజూ శుభ్రతను జీవనశైలిగా అలవాటు చేసుకోవాలని ఆయన భక్తులకు పిలుపునిచ్చారు. పరిశుభ్రత అనేది కేవలం పరిసరాల శుభ్రతకే పరిమితం కాకుండా, మన ఆలోచనలు, చర్యలు, ప్రవర్తనలో కూడా ప్రతిబింబించాలని సూచించారు. శుభ్రమైన ఆలోచన, సక్రమమైన చర్యలు, చిరునవ్వుతో కూడిన జీవితం ప్రతి ఒక్కరికీ మేలు చేకూరుస్తుందని తెలిపారు. శుభ్రతతో కూడిన జీవనం పవిత్రతకు మార్గమని, ఆ పవిత్రతే దేవత్వానికి సమీపమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ మేడారం జాతరలో పరిశుభ్రత పాటించాలని పరిశుభ్రతను నిత్య అలవాటుగా మార్చుకోవాలని కోరారు. భక్తులు అందరూ శుభ్రత ఉద్యమంలో భాగస్వాములై, ఆరోగ్యవంతమైన, పరిశుభ్రమైన మేడారం జాతర నిర్వహణకు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# మేడారంలో పోలీస్ రెడ్ కార్పెట్!

-సామాన్య భక్తులపై మాత్రం కఠినత్వం,
-వృద్ధులువికలాంగుల్ని పట్టించుకోని వైఖరి,
-పోలీస్ కుటుంబాలకు ప్రత్యేక దారి..!
-అమ్మవార్ల ముందు అందరూ సమానమే కదా?"



ములుగు జిల్లా బ్యూరో, జనవరి 16 ( నంది పత్రిక )
మేడారం శ్రీసమ్మక్క-సారలమ్మ మహాజాతరకుయుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు కొనసాగుతున్న వేళ, జాతర అధికారిక ప్రారంభానికి ముందే భక్తులు భారీ సంఖ్యలోమేడారానికి చేరుకుంటున్నారు. ముందస్తు మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చిన భక్తులు అమ్మవార్ల దర్శనం కోసం గద్దల వైపు భక్తిశ్రద్ధలతో కదిలారు. అయితే గద్దల వద్ద డ్యూటీలో ఉన్న కొందరు పోలీసుల వైఖరి సామాన్య భక్తుల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. శుక్రవారం ఒక్కసారిగా భక్తుల రద్దీ పెరగడంతో భద్రతా చర్యలలో భాగంగా పోలీసు యంత్రాంగం అమ్మవార్ల గద్దల చుట్టూ భారీ ఇనుప కంచెలు ఏర్పాటు చేసింది. కంచెల వెలుపల నుంచే దర్శనం కల్పించడమే సరైన నిర్ణయమని చాలా మంది భావించారు. రద్దీ నియంత్రణ, భక్తుల భద్రత దృష్ట్యా ఇది అవసరమేనని అభిప్రాయపడ్డారు. పోలీస్ కుటుంబాలకు ప్రత్యేక దారి..! అయితే అదే సమయంలో గద్దల వద్ద విధులు నిర్వహిస్తున్న కొందరు పోలీసులు తమకు తెలిసినవారికి, ముఖ్యంగా ఇతర పోలీస్ కుటుంబాలకు మాత్రమే గేట్లు తెరిచి గద్దల ప్రాంగణంలోకి అనుమతించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. సామాన్య భక్తులు గంటల తరబడి కంచెల వెలుపల నిలబడినా, పోలీస్ కుటుంబాలు మాత్రం ఎలాంటి ఇబ్బంది లేకుండా నేరుగా గద్దల వద్దకు వెళ్లి దర్శనం చేసుకోవడం చూసి భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముసలివారు, వికలాంగులు, చిన్నపిల్లలతో వచ్చిన కుటుంబాలు ఎండలో, గుంపుల మధ్య నలుగుతూ కంచెల వెలుపలే ఉండిపోయినా పట్టించుకోని పరిస్థితి కనిపించింది. ఎంతో దూరం నుంచి వచ్చిన భక్తులు బయట నుంచే మొక్కులు చెల్లించుకోవాల్సి రాగా, పోలీస్ కుటుంబాలకు మాత్రం ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం అన్యాయమని భకులు వాపోయారు. అమ్మవార్ల ముందు అందరూ సమానమే కదా?' అమ్మవార్ల దర్శనం కోసం వచ్చిన భక్తులు, 'అమ్మవార్ల ముందు అందరూ సమానమే... కానీ ఇక్కడ మాత్రం పోలీస్ వారికే ప్రాధాన్యం. మేమంతా భక్తులం కాదా?' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 'తెలిసినవారు' అనే కారణంతో గేట్లు తెరవడం పోలీసుల విధి నిర్వహణపై ప్రశ్నార్థకంగా మారిందని పలువురు వ్యాఖ్యానించారు. మేడారం మహాజాతర కోట్లాది భక్తుల విశ్వాసానికి ప్రతీక. ఇలాంటి పవిత్రమైన సందర్భంలో అధికారులు, పోలీసుల వైఖరి సమానత్వంతో ఉండాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. పోలీస్ అయినా, సామాన్యుడైనా అమ్మవార్ల ముందు అందరూ ఒక్కటేనన్న భావనను కాపాడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని భక్తులు స్పష్టం చేస్తున్నారు.

## శుభ్రతే దేవత్వం పరిశుభ్ర జీవనం ప్రతి ఒక్కరి బాధ్యత





జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో, జనవరి 16 ( నంది పత్రిక )
శుభ్రతే దేవత్వమని పరిశుభ్ర జీవనం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర పేర్కొన్నారు.శుభ్రమైన చేతులు, శుభ్రమైన మనసు కలసి నడిచినప్పుడే ఆరోగ్యవంతమైన, ఆనందమయ సమాజం నిర్మితమవుతుందని తెలిపారు. ముఖ్యంగా మేడారం జాతర వంటి మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పరిశుభ్ర వాతావరణం భక్తుల విశ్వాసాన్ని, ఆధ్యాత్మిక ఆనందాన్ని మరింత పెంపొందిస్తుందని ఆయన అన్నారు.చుట్టూ ఉన్న మురికి, ధూళిని తొలగిస్తూ ప్రతిరోజూ శుభ్రతను జీవనశైలిగా అలవాటు చేసుకోవాలని ఆయన భక్తులకు పిలుపునిచ్చారు. పరిశుభ్రత అనేది కేవలం పరిసరాల శుభ్రతకే పరిమితం కాకుండా, మన ఆలోచనలు, చర్యలు, ప్రవర్తనలో కూడా ప్రతిబింబించాలని సూచించారు. శుభ్రమైన ఆలోచన, సక్రమమైన చర్యలు, చిరునవ్వుతో కూడిన జీవితం ప్రతి ఒక్కరికీ మేలు చేకూరుస్తుందని తెలిపారు. శుభ్రతతో కూడిన జీవనం పవిత్రతకు మార్గమని, ఆ పవిత్రతే దేవత్వానికి సమీపమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ మేడారం జాతరలో పరిశుభ్రత పాటించాలని పరిశుభ్రతను నిత్య అలవాటుగా మార్చుకోవాలని కోరారు. భక్తులు అందరూ శుభ్రత ఉద్యమంలో భాగస్వాములై, ఆరోగ్యవంతమైన, పరిశుభ్రమైన మేడారం జాతర నిర్వహణకు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## క్రీడాకారులకు అండగా నిలిచిన-జూపల్లి భాస్కరరావు




వెల్దండ జనవరి 16 పల్లె వెలుగు దినపత్రిక:
సంక్రాంతి సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించిన క్రికెట్ క్రీడా పోటీలకు వెల్దండ మండలం సింగిల్ విండో మాజీ చైర్మన్ జూపల్లి భాస్కరరావు భారీగా నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన వీ పి ఎల్ , వెల్దండ ప్రీమియర్ లీగ్ కు రూ. 50 వేలు, పోతేపల్లి గ్రామంలో నిర్వహించిన పిపిఎల్ పోతేపల్లి ప్రీమియర్ లీగ్ క్రీడా నిర్వాహకులకు రూ. 50 వేలు, అదేవిధంగా గానుగట్టు తండాలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ కు రూ. 25 వేల రూపాయలు, చెదురుపల్లి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కు రూ. పదివేల రూపాయలు అందజేశారు.చెదురుపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన.. పోతే మైసయ్య కుటుంబానికి రూ. 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి, మృతుని కుటుంబాన్ని టిఆర్ఎస్ పార్టీ తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, డిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కానుగుల జోగయ్య కన్యాకుమారి, మాజీ ఎంపీటీసీ లింగం,పోతేపల్లి సర్పంచ్ తగుల కొండల్ యాదవ్, గానుగట్టు తండా సర్పంచ్ మౌనిక లచ్చిరాం నాయక్, చెదురుపల్లి సర్పంచ్ దస్సింగ్ నాయక్ మరియు ఆయా గ్రామాల వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జనసంద్రంగా మారిన మేడారం జాతర







-సంక్రాంతి అనంతరం భారీగా తరలివచ్చిన భక్తులు.

-జంపన్న వాగులో పుణ్యస్నానాలు, అమ్మవార్లకు మొక్కుల చెల్లింపు.

-పచ్చని ప్రకృతిలో కుటుంబ సమేతంగా జాతర ఆనందం.

ములుగు జిల్లా బ్యూరో, జనవరి 16 (పల్లె వెలుగు)

సంక్రాంతి పండుగ ముగియడంతో మేడారం మహాజాతరకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా మేడారం జాతర భక్తుల కోలాహలంతో కిటకిటలాడింది. లక్షలాది మంది భక్తులు మేడారం చేరుకుని ముందుగా జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి, అనంతరం అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పించేందుకు బంగారు బుట్టలను తలపై పెట్టుకొని గద్దల వద్దకు చేరుకున్నారు.తమ కోరికలను తీర్చే కొంగు బంగారంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ సమ్మక్కసారలమ్మ వనదేవతలకు భక్తులు వడి బియ్యం, బంగారం, చీర, సారె, పసుపుకుంకుమతో పాటు బంగారాన్ని నైవేద్యంగా సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అమ్మవార్ల దయతో తమ కుటుంబాలు సుఖశాంతులతో, పిల్లా పాపలు పాడిపంటలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భక్తులు మనస్ఫూర్తిగా ప్రార్థించారు.మొక్కులు చెల్లించిఅనంతరం భక్తులు కుటుంబ సమేతంగా కంక వనాల (వెదురు అడవులు) మధ్య ఉన్న పచ్చని ప్రకృతిలో వంటావార్పు చేసుకుని, పిల్లలతో కలిసి సంతోషంగా సమయం గడిపారు. జాతర ఆనందాన్ని మనసారా అనుభవించిన భక్తులు, అమ్మవార్ల కృపతో తిరిగి తమ ఇళ్లకు ప్రయాణమవుతూ మేడారం మహాజాతరను మరపురాని అనుభూతిగా మలుచుకున్నారు.

# భూసేకరణకు పెరుగుతున్న అభ్యంతరాలు

గుంటూరు, పల్నాడు రైతుల్లో ఆందోళన

ఔటర్‌తో పాటు పలు రహదారులకు నోటిఫికేషన్ జారీ



గుంటూరు జిల్లా ప్రతినిధి (పల్లె వెలుగు)

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో పలు ప్రాజెక్టుల భూసేకరణకు రైతుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. పల్నాడు జిల్లాలోని నకరికల్లు నుంచి బాపట్ల జిల్లాలోని చీరాల ఓడరేవు 167/ఎ రహదారికి తమ భూములు తీసుకోవడంపై పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం రావిపాడు గ్రామ రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారికి నరసరావుపేట పరిధిలోని రావిపాడు వద్ద నుండి రైతులు భూముల గుండా వెళ్తుండడంతో రైతులు విముఖత వ్యక్తం చేస్తున్నారు. రావిపాడు వద్ద మ్యాప్ ప్రకారం 167/ఎ ఎంత పొలం భూసేకరణకు అవసరం? ఎంతమంది రైతులు ఉన్నారు? ఏయే సర్వే నంబర్లలో ఎంత పొలం పోతుంది? అనే విషయాలపై ఆర్‌డిఒ మధులత, తహశీల్దార్ వేణుగోపాల్‌ను అడిగి అధికారులు తెలుసుకున్నారు.రాజధాని అభివృద్ధిలో భాగంగా ఐదు జిల్లాల పరిధిలో నిర్మిస్తున్న ఔటర్ రింగ్ రోడ్డుకు తొలుత 140 ఎకరాలు తీసుకుంటామని ఇప్పుడు 630 ఎకరాల భూములు తీసుకునేందుకు నోటిఫికేషన్ ఇవ్వడంపై గుంటూరు జిల్లా చేబ్రోలు మండల రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూములు ఇస్తామని, అదనంగా భూసేకరణ చేయవద్దని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు రైతులు విజ్ఞప్తి చేశారు. గుంటూరు జిల్లాలో ఔటర్ రింగ్ రోడ్డు నిమిత్తం 5800 ఎకరాల భూములను తీసుకుంటున్నారు. భూ సేకరణకు జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ గెజిట్ విడుదల చేసింది. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు ఆరు వరుసలతో 190 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్నారు. తెనాలి-నందివెలుగు నుంచి చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారి కాజ వరకు 17.5 కిలోమీటర్లు, నారాకోడూరు నుంచి గుంటూరు శివారులోని బుడంపాడు వరకు 5.5 కిలో మీటర్లు లింకు రోడ్లు నిర్మించనున్నారు. గురటూరు జిల్లా మేడికొండూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాల్లో జాతీయ రహదారికి అనుసంధానం చేసేలా లింకు రోడ్డుల నిర్మాణం జరగనుంది.పల్నాడు, గుంటూరు జిల్లాల పరిధిలో ఒకేసారి 5917 ఎకరాల భూమిని ఔటర్ రింగ్ రోడ్డు కోసం తీసుకోనుండటంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. రాజధాని చుట్టుపక్కల ప్రాంతాలను కలుపుతూ నిర్మించనున్న ఔటర్ రింగ్ రోడ్డుకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ ఇటీవల గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

# సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

మహబూబ్‌నగర్/జడ్చర్ల, జనవరి 16(పల్లె వెలుగు)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలమూరుకు వస్తున్న సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా జరగాలని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి వాకిటి శ్రీహరి అధికారులను ఆదేశించారు. పాలమూరు బిడ్డ రేవంత్ జిల్లాకు వస్తున్నారని, ఎన్నో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయబోతున్నందున ఆయనకు ఘన స్వాగతం పలకాలని పార్టీ శ్రేణులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం సీఎం సభ నిర్వహించే ఎంవీఎస్ కళాశాల మైదానంలో ఏర్పాట్లను ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాసరెడ్డి, జి మధుసూదన్‌రెడ్డి, జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి, కలెక్టర్ విజయేందిరబోయిలతో కలిసి ఆయన పరిశీలించారు. అధికారుల కు పలు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడు తూ సీఎం జిల్లాకు వస్తున్న సందర్భంగా రూ.1200 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయబోతున్నారని చె ప్పారు. ఇంత మొత్తంలో పాలమూరుకు నిొ దులు ఇచ్చిన సందర్భం గతంలో లేదన్నారు. జిల్లాబిడ్డ ముఖ్యమంత్రి కావడం పాలమూరుకు అదృష్టమని చెప్పారు. జడ్చర్ల చిట్టె బోయిన్‌పల్లి వద్ద రూ.200 కోట్లతో చేపట్టబోయే ట్రిపుల్‌ఐటీకి ముఖ్యమంత్రి ముం దుగా శంకుస్థాపన చేసి, అక్కడినుంచి ఎంవీఎస్ కళాశాల మైదానం వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారన్నారు. ఇందులో నగరానికి సంబంధించిన రూ.603 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రూ.220 కోట్లతో తాగునీటి పథకాలు, రూ.20 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు సీఎం శంకుస్థాపన చేస్తారన్నారు. సీఎం సభకు కార్యకర్తలు, పాలమూరు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. జడ్చర్ల మండలం చిట్టబోయిన్‌పల్లి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల సమీపంలో జరిగే శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్లను మంత్రి శ్రీహరి ఎమ్మెల్యేలు, కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రెండో ఐఐఐటీ పాలమూరు జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీఎంగా ఉండటంతోనే వచ్చిందన్నారు. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ ఐఐఐటీ మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు దక్షిణ తెలంగాణకు వర ప్రదాయిని అని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, మధుసూదన్‌నాయక్, ఆర్డీఓ నవీన్, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్‌ముదిరాజ్, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత నాయకులు కోట్లతో చేపట్టబోయే



ట్రిపుల్‌ఐటీకి ముఖ్యమంత్రి ముం దుగా శంకుస్థాపన చేసి, అక్కడినుంచి ఎంవీఎస్ కళాశాల మైదానం వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారన్నారు. ఇందులో నగరానికి సంబంధించిన రూ.603 కోట్లతో భారీ బందోబస్తు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా పోలీసశాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. జోగులాంబ జోన్ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ జిల్లా పోలీసులతో సమావేశమై బందోబస్తుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ప్రత్యేక నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. 1,184 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్, అదనపు ఎస్పీ ఎన్‌బీ రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేశ్‌కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## 18న ఖమ్మంలో జరిగే సిపిఐ భారీ బహిరంగసభను జయప్రదం చేయాలి



కేసముద్రం, జనవరి 16(పల్లెవెలుగు):

రేపు ఖమ్మంలో జరిగే సిపిఐ శతజయంతి ముగింపు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ అన్నారు. సిపిఐ శతజయంతి ముగింపు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్ మాట్లాడుతూ దేశంలో నాడు స్వాతంత్రోద్యమం నుండి నేటి వరకు ప్రజల కోసం ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణమని, ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా ఈ ప్రాంతం నుంచి కదలి రావాలని పిలుపునిచ్చారు. దేశంలో ఫాసిస్టు బిజెపి పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. భారతదేశంలో విభజించి పాలించే బిజెపిని ఓడించాలన్నారు. కమ్యూనిస్టులు ఎక్కడున్నారు అనే వారికి ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభ ద్వారా పాలకులకు బుద్ధి చెబుతామన్నారు. 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని, దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సిపిఐ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు వేలాదిగా తరలివస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఎర్ర చొక్కాలు, ఎర్ర చీరలు ధరించి ఖమ్మంలో కదం తొక్కపోతున్నామని, హలో కామ్రేడ్ ఛలో ఖమ్మం పేరుతో వేలాదిగా కదలి వచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మంద భాస్కర్, కాసు సాయి చరణ్, దాసరి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## జిరాంజీ చట్టం, విత్తన, విద్యుత్ బిల్లు పత్రాలు దగ్ధం



మహబూబాబాద్, జనవరి 16(పల్లె వెలుగు):



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం ఎస్ కే యం మహబూబాబాద్ జిల్లా కన్వినింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చుతూ చట్టాన్ని తీసుకువచ్చింది. విత్తన చట్టాన్ని, కేంద్ర విద్యుత్ బిల్లును, భీమా బిల్లుగా ప్రైవేటీకరణ బిల్లులను తీసుక రావడాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా కన్వీనర్ కమిటీ ఆధ్వర్యంలో బిల్లు పత్రాలను దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ఎస్కేయం జిల్లా కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ గుజ్జు దేవేందర్ అధ్యక్షత వహించగా ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న, ఏఐపీకేఎస్యు రాష్ట్ర నాయకులు ములుకూరి జగ్గన్న, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్లపల్లి వెంకటేశ్వర్లు, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఆలకుంట్ల సాయిలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలతో ఎలాంటి చర్చలు జరపకుండానే శీతాకాల సమావేశంలో హడావిడిగా బిల్లులను ప్రవేశపెట్టి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చడంతో పాటుగా కేంద్రం నిధులను తగ్గించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వాలపై 40 శాతం విధిస్తూ కేంద్రం 60 శాతం భరిస్తామంటూ బిల్లుని చట్టంగా మార్చడం జరిగిందన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలను మోసం చేయడమేనని అంతిమంగా ఈ పథకాన్ని నీరు కార్చుతూ భవిష్యత్తులో ఈ పథకాన్ని లేకుండా చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, వెంటనే చట్టాన్ని రద్దు చేస్తూ పాత ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, విత్తన బిల్లును, విద్యుత్ బిల్లును, భీమా బిల్లు తేవడం అంటేనే కార్పొరేట్లకు అనుకూలంగా రైతాంగానికి, కార్మికులకు, పేద ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని, ఈ బిల్లును వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ నాయకులు బండారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి గునిగంటి రాజన్న, కొత్తపల్లి రవి, హాలవతు లింగన్న, కుంట ఉపేందర్, దొంతూజు ఉపేంద్ర చారి, సామ పాపయ్య, సమ్మెట రాజమౌళి, కొమ్ము సోమయ్య, దుడ్డేల రామ్మూర్తి, రామచంద్రుని మురళి, నల్లపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

12

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1

శనివారం 17-01-2026

## ఆర్మీ సైనికులను సన్మానించిన జూపల్లి భాస్కరరావు

వెల్దండ జనవరి 16 పల్లె వెలుగు దినపత్రిక:
వెల్దండ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్మీ డే సందర్భంగా ఆర్మీ రిటైర్మెంట్ జవాన్లు భీమయ్య, తిరుపతయ్య లను సింగిల్ విండో మాజీ చైర్మన్ జూపల్లి భాస్కరరావు చాలు వాళ్ళతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారి, మాజీ ఎంపీటీసీ లింగం, జ్యోతి నిరంజన్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, పోతేపల్లి సర్పంచ్ కొండల్ యాదవ్, కుప్పగండ్ల మాజీ సర్పంచ్ మొక్తాల శేఖర్, గుద్దేటి ప్రభాకర్, జంగిలి ప్రసాద్, నారాయణరెడ్డి, గండికోట రాజు, జంగిలి యాదగిరి, ఆనంద్, గోపాల్, శ్రీశైలం, పిల్లి శ్రీను, తుంగ శ్రీను, గణేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు పోటెత్తిన భక్తులు

-మేడారం నుంచి జాకారం వరకు ట్రాఫిక్ జామ్
-గట్టమ్మ అమ్మవారుదగ్గర మేడారం భక్తుల అష్ట కష్టాలు,
-సెలవు దినం కావడంతో లక్షలాదిగా తరలివస్తున్న భక్తులు,
-తల్లులకు జోరందుకున్న ముందస్తు మొక్కులు,



ములుగు జిల్లా బ్యూరో, జనవరి 16 (పల్లె వెలుగు దినపత్రిక)
మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు శుక్రవారం భారీగా తరలివస్తున్నారు. సెలవులు కావడంతో లక్షలాదిగా భక్తులు మేడారానికి చేరుకుంటున్నారు. మేడారం నుంచి ములుగు జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న జాకారం వరకు వాహనాల రాకపోకలతో తీవ్ర ట్రాఫిక్ జాం ఏర్పడింది. రహదారులపై వాహనాలు నిలిచిపోవడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గట్టమ్మ వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో అష్ట కష్టాలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. దర్శనాల కోసం గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండాల్సి వస్తోంది. ఇదిలా ఉండగా ముందస్తు మొక్కులు జోరందుకున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో మొక్కులు చెల్లిస్తూ అమ్మవార్లను దర్శించుకుంటున్నారు.

## మేడారం లో టీ జి ఓ ఎస్ , ములుగు జిల్లా గోడ పత్రిక ఆవిష్కరణ

-శ్రీ సమ్మక్క సారలమ్మ సన్నిధిలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐఏఎస్. చే ఆవిష్కరణ



ములుగు జిల్లా బ్యూరో, జనవరి 16(పల్లె వెలుగు)
తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా గోడ పత్రిక మరియు టేబుల్ కాలెండర్ ఆవిష్కరణను ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర టిఎస్ ఐఏఎస్ చే శ్రీ సమ్మక్క సారలమ్మ సన్నిధిలో ఆవిష్కరించడం జరిగింది, కలెక్టర్ మాట్లాడుతూ టీజీవో అసోసియేషన్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ మేడారం



జాతరను ప్రతి అధికారి బాధ్యతగా నిర్వహిస్తు భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా వారికి కేటాయించిన విధులను విజయవంతం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో టిజిఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం సంపత్ రావు (అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్) సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డి, రాజు, జాయింట్ సెక్రెటరీ రాజేశ్వరరావు డిఆర్డిఓ శ్రీనివాస్ రావు, కొమురయ్య, యశ్వంత్, ప్రకాష్ రెడ్డి, కరిష్మా, రఫిక్ మొదలగు నాయకులు పాల్గొన్నారు.

# మితవాద ప్రభుత్వాలు ‘పనిహక్కు’ను ఎందుకు వ్యతిరేకిస్తాయి

**సంజయ్ రాయ్**

పల్లె వెలుగు, దిన పత్రిక:



ప్రపంచంలోనే అతిపెద్ద డిమాండ్ ఆధారిత ఉపాధి హామీ చట్టాన్ని (మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం) రద్దు చెయ్యడం అంటే శ్రమను గౌరవిస్తూ రాజ్యం హక్కుగా కల్పించిన సంక్షేమాన్ని నీరుగార్చి, భూస్వామ్యం దయమీద ఆధారపడిన నిరంకుశ, వివక్షతకు తావిచ్చే మితవాద సంక్షేమ పథకాన్ని రుద్దడమే. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన ‘విబిజి రామ్ జి’ పథకం (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్-(గ్రామీణ్) మరోసారి గ్రామీణ పేదలను ‘పైవాడి’ దయకు వదిలేసింది. ‘ఉపాధి హక్కు’ ప్రజాస్వామికంగా పేదలకు లభించిన హక్కుగా వారికి సాధికారత కల్పించడంతో పాటు భూస్వామ్య వర్గాలతో వాని బేరసారాల శక్తిని ఇనుమడింప చేసింది. అటువంటి ఉపాధి హామీ చట్టాన్ని ఉపసంహరించడం మూలంగా గ్రామీణ ప్రాంతంలో నిరుద్యోగం ప్రబలి, వేతనాలు దిగజారి, గ్రామీణ ప్రాంత ఆదాయాలు పడిపోతాయి. గ్రామీణ ప్రాంత నయాధనిక వర్గానికి కూలీల మార్కెట్ మీద పట్టు పెరిగి, మరింత దోపిడి సాగించే అవకాశాలు పెరుగుతాయి. ఉపాధి హామీ అమలులోకి వచ్చాక పనికి చెల్లించే వేతనాల కన్నా శ్రామికుల మార్కెట్‌కి గిరాకీ పెరగడం మూలంగా పరోక్షంగా గ్రామీణ ప్రాంత పేదల ఆదాయాలు పెరిగాయని వివిధ అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. అయితే గత కొన్నేళ్లుగా మోడీ ప్రభుత్వం ఉపాధి హామీకి నిధుల కేటాయింపుల్లో కోతవిధిస్తూ దానిని నీరుగార్చే ప్రయత్నాలు కొనసాగిస్తూ వచ్చింది. చివరికి పార్లమెంట్‌లో ఎలాంటి చర్చ లేకుండానే రద్దు చేసింది. గత కొన్నేళ్లుగా ఉపాధి హామీ అమలులో నిధుల దుర్వినియోగం జరుగుతూ ఉందని ఒక పథకం ప్రకారం నిధుల దుర్వినియోగం జరుగుతూ ఉందని ప్రచారం సాగించడం ద్వారా ప్రజానీకంలో ఈ పథకం అంతా అవినీతిమయం అనే అభిప్రాయం పాదుకొల్పడానికి గట్టి ప్రయత్నమే చేశారు. అయితే దీని అమలులో దుర్వినియోగాన్ని నివారించేందుకు అనేక రాష్ట్ర ప్రభుత్వాలు హాజరు, చెల్లింపులను డిజిటలైజ్ చేశాయి. వాస్తవానికి నిధుల దుర్వినియోగం అనేది దీని కేటాయింపులతో పోలిస్తే అతి కనిష్ఠంగా ఉన్నాయి. దీనికి కూడా అవకాశం లేకుండా మరింత పారదర్శకంగా అమలు చేయడానికి తగిన చర్యలు చేపట్టాల్సిందిపోయి మోడీ ప్రభుత్వం ఏకంగా ఉపసంహరించింది. ప్రభుత్వం చేపట్టిన అనేక భారీ ప్రాజెక్టుల్లో ఉపాధి హామీ అమలులో జరిగిందని చెప్పుకొస్తున్న దుర్వినియోగానికి మించిన స్థాయిలో ఎన్నో రెట్లు అవినీతి, లంచాల చెల్లింపులు జరిగాయని ఇప్పటి వరకూ అనేక వార్తలు వెలువడ్డాయి. అలాంటప్పుడు ఉపాధి హామీని రద్దు చేసినట్లు ఈ ప్రాజెక్టులను రద్దు చెయ్యాలి కదా..! కానీ అలా జరగలేదు, జరగదు కూడా. ఎందుకంటే ఈ భారీ ప్రాజెక్టులలో జరిగే భారీ అవినీతి భాగోతాల్లో పాలకశక్తుల, సంపన్న వర్గాల పరస్పర ప్రయోజనాలు ఇమిడి ఉంటాయి. అదే పేదల విషయానికి వస్తే, అందులోనూ ఒక హక్కుగా ఉపాధి, దానికి తగ్గ వేతనం పొందడం విషయానికి వస్తే ఏ కొద్ది పాటి దుర్వినియోగం అయినా ఏకంగా దాని రద్దుకే దారి తీస్తుంది. ఇక్కడ నిధుల దుర్వినియోగం కన్నా దీని మూలంగా శ్రమ దోపిడీ ఇష్టారాజ్యంగా సాగించుకోవడానికి అవకాశం లేకుండా పోవడమే కులీన శక్తులకు కంటగింపుగా మారింది.

### -బహుముఖ దాడి

ఉపాధి హామీ ఉపసంహరణ మూలంగా గ్రామీణ పేదలు బహుముఖ దాడికి గురవుతారు. ఒక హక్కుగా ఉపాధిపొందే అవకాశం కోల్పోతారు. తక్కువ కూలికి పనిలో కుదురుకోవాల్సి వస్తుంది. ఉపాధి పొందడంలో కులవివక్షకు, లింగ వివక్షకు లోనవుతారు. ఒక్క మాటలో చెప్పాలంటే గ్రామీణ భూస్వాములు, నయా ధనిక వర్గాల చెప్పుచేతల్లో నలిగి పోవాల్సి వస్తుంది. ఫ్యూడల్ రాజకీయ, ఆర్థిక ఆధిపత్యానికి తలొగ్గాల్సివస్తుంది. మోడీ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ‘విబి జి రామ్‌జి’ పథకం మూలంగా రాష్ట్ర ప్రభుత్వాల మీద విపరీతమైన ఆర్థిక భారం పడుతుంది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల మూలంగా ఏటికేడాదికి రాష్ట్ర ప్రభుత్వాలకు అందాల్సిన నిధులు తగ్గిపోనున్నాయి. ఇలాంటి నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు దీని అమలుకు అయ్యే ఖర్చులో 40 శాతం వాటా భరించాల్సి రావడం అంటే అంత శక్తిలేని రాష్ట్రాలన్నింటా ఈ పథకం విస్తృతి కుంచించుకుపోతుంది. ప్రపంచంలోనే అతిపెద్ద డిమాండ్ ఆధారిత ఉపాధి కల్పనా పథకం అమలు ద్వారా గ్రామీణ పేదలకు ఏటా కనీసం వందరోజులు పని కల్పించాల్సిన చట్టబద్ధమైన బాధ్యతను నిధుల లభ్యత సాకుగా చూపించి అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు వదిలించుకుంటాయి. పైపెచ్చు కొత్త పథకంలో ఉపాధి హామీ పనులను కేంద్ర ప్రభుత్వం గుర్తించి ‘నోటిఫై’ చేసిన ప్రాంతాలలో మాత్రమే అమలు చెయ్యాలని పొందుపరిచిన నిబంధన మూలంగా ఈ సంక్షేమ పథకాన్ని కేంద్రంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉంటే అది దాని రాజకీయ ప్రయోజనాలకు అనుగుణమైన సాధనంగా వాడుకుంటుంది.

# క్షేమంగా రండి.. క్షేమంగా వెళ్ళండి

-ట్రాఫిక్ రూల్స్ ను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పాటించాలి.
-ప్రమాదాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి.
-మహబూబాబాద్ సీఐ మహేందర్ రెడ్డి



కేసముద్రం, జనవరి 16(నంది పత్రిక):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్, రవాణ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ డాక్టర్ శబరీష్ ల పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత మాస ఉత్సవాలు, రోడ్డు భద్రత ట్రాఫిక్ రూల్స్ నిబంధనపై ప్రతి ఒక్కరిలో అవగాహన కార్యక్రమాలు, ప్రచారం నిర్వహించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని సర్కిల్ ఇన్స్ పెక్టర్ మహేందర్ రెడ్డి అన్నారు. అందులో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలోని అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. క్షేమం ఒకటే కాదు ట్రాఫిక్ రూల్స్ నిబంధనలు ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందరూ పక్కాగా పాటిస్తూ ఎదుటి వారికి కూడా పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని, మనము, మన కుటుంబం, పిల్లలకు ట్రాఫిక్ రూల్స్ నిబంధనలపై వివరించాలని సూచించారు. ఉద్యోగానికి లేదా ఇతర ప్రయాణాలు చేసే ముందు వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి ధరించాలని, కలెక్టరేట్లో అన్ని విభాగాల శాఖ అధికారులు వారి వారి క్షేత్రస్థాయి సిబ్బంది అందరికీ ప్రత్యేక సర్కులర్ జారీ చేసి నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నో పార్కింగ్ జోన్ లో వాహనాలు పార్కింగ్ చేయకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు భద్రత సింబల్స్ నిశితంగా పరిశీలించి వాహనం నడపాలని, అతివేగంతో ప్రయాణం చేయకూడదని, పాదచారులు రోడ్డు దాటే క్రమంలో నిబంధనలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ నిబంధనలపై జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి దేశీ రామ్ నాయక్, ఉద్యానవన శాఖ అధికారి జి.మరియన్న, డిపిఆర్ఓ పి.రాజేంద్రప్రసాద్, మందుల శ్రీరాములు, వెంకటేశ్వర్లు, సంతోష్, తదితరులు మాట్లాడారు. అనంతరం క్షేమంగా చేరుకోండి... క్షేమంగా జీవించండి... అనే పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, ఎస్ఐలు అరుణ్ కుమార్, ప్రశాంత్, కలెక్టరేట్ సిబ్బంది ఏ.రవీందర్, నరేష్ రెడ్డి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com